# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
1-5-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 29

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# పసలేదు

## కేసీఆర్ ప్రసంగం ఆత్మస్తుతి, పరనింద

కాంగ్రెస్‌పై దుమ్మెత్తి పోయడానికే సభ?

జనమే తప్పు చేశారన్నట్టు అహంకారం

బీఆర్ఎస్ పదేళ్లలో హామీల వైఫల్యాన్ని ఏమనాలి?

గులాబీ పాలనలో స్కాముల సంగతేంటి?

గురువింద సామెతలా కేసీఆర్ మాటలు: విశ్లేషకులు

బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన ప్రసంగంపై సొంత పార్టీ శ్రేణులతో పాటు ప్రత్యర్థి పార్టీలు కూడా జోరుగా విశ్లేషణ సాగిస్తున్నాయి. కేసీఆర్ ప్రసంగం కోసం తెలంగాణ సమాజమంతా ఎదురు చూస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు హైప్ క్రియేట్ చేశారు.

క్రైమ్ మిర్రర్ తెలంగాణ బ్యూరో: అయితే గులాబీ శ్రేణుల అంచనాల మేరకు కేసీఆర్ ప్రసంగం సాగిందా? 25 ఏళ్ల పార్టీ ఎత్తు పల్లాలపై సమీక్ష నుంచి భవిష్యత్తుకు బాటలు వేసిందా? అంటే భిన్నాభిప్రాయాలే వినిపిస్తున్నాయి. ఆత్మస్తుతి, పరనింద తరహాలోనే కేసీఆర్ ప్రసంగం సాగిందని, కాంగ్రెస్ హామీలను గుర్తు చేస్తూ ప్రభుత్వంపై విమర్శల దాడి తప్ప, కేసీఆర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదంటున్నారు

# హస్తం పార్టీలో చెంపదెబ్బలు

## ఎమ్మెల్యే చెంప చెల్లుమనిపించిన ఎంపీ

ఎమ్మెల్యే బండ్ల, ఎంపీ మల్లు రవి మధ్య విభేదాలు

కొట్టుకునేదాకా వచ్చిన టి.కాంగ్రెస్ వ్యవహారాలు

ఎంపీ మల్లు రవి వ్యవహారంపై తీవ్ర విమర్శలు

మంత్రి సమక్షంలోనే ఎమ్మెల్యేపై ఎంపీ దాడి!



తెలంగాణ కాంగ్రెస్ నేతల్లో కొట్లాటలు తారాస్థాయికి చేరాయి. కేబినెట్ మంత్రి సమక్షంలోనే ఓ ఎమ్మెల్యే చెంపను ఎంపీ చెల్లుమనిపించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణలో సీఎం రేవంత్ తర్వాత నెంబర్ 2గా భావిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలోనే ఈ దాడి జరగడం ఇప్పుడు చర్చనీయాంశం.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, గద్వాల్ఎ మ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఒకరినొకరు చేయి చేసుకోవడం కాంగ్రెస్ శ్రేణుల్లోనే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టిస్తోంది. సముద్రంలాంటి కాంగ్రెస్‌లో నేతల మధ్య కొట్లాటలు ఇప్పటివి కావు. అయితే తెలంగాణలో ఇటువంటివి కొంత అరుదే. ఇటీవల ఇలాంటి ఘటనలు తరచుగా చూస్తూనే ఉన్నాం. అయితే ఏకంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- మిగతా 2వ పేజీలో



## 'జాతీయ కులగణన వ్యతిరేకి

8లో



2లో

## తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

విబజన చట్టం ప్రకారం పెంచాలన్న పిటిషనర్

విచారణ చేసి తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్): తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో




# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత

ఫితాల్లో 94.26 శాతంతో బాలికల పైచేయి

మహబూబాబాద్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్

ఫలితాలు విడుదల చేసిని సిఎం రేవంత్

2లో

హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్): తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

మళ్లీ మమ్మేలనే విలన్ అంటావా


ఏం చేస్తున్ఆమో..చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది

కెసిఆర్ విమర్శలను తిప్పికొట్టిన సిఎం రేవంత్



హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్): భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల

2లో




## దేశం గర్వించేలా అమరావతి నిర్మాణం

అత్యుత్తమ రాజధానిగా నిలిచేలా అమరావతి

మోదీ కార్యక్రమానికి భారీగా తరలిరావాలి

పార్టీ శ్రేణులతో టెలి కాన్ఫరెన్స్‌లో బాబు



## అప్పన్న సన్నిధిలో అపశృతి

గోడకూలి 8 మందిక భక్తుల మృతి

నిజరూప దర్శనం కోసం వచ్చి మృత్యువాత

భారీ వర్షంతో తడిసిన గోడ కూలడంతో ప్రమాదం

సహాయ కచర్యలను పర్యవేక్షించిన మంత్రులు

మృతదేహాలు కెజిహెచ్‌కు తరలింపు

క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స

8లో

## జనాభా లెక్కలతోనే కులగణన

కేంద్రకేబినేట్ కీలక నిర్ణయం

సరిహద్దు ఉద్రిక్తతలో పాటు పలు అంశాలపై చర్చ

వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య

న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్): దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో







## తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో ఈ పిటిషన్ దాఖలైంది.

డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీంకోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై విస్తృతంగా వాదనలు చేసింది. పిటిషనర్ తరఫున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు-, తెలంగాణలో 119 సీట్లు- ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచితే, ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మరింత సమర్థవంతంగా ఉంటుందని వాదించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు విన్న ఎన్నికల సంఘం తమ స్థానాన్ని సమర్థించుకుంది.

# హస్తం పార్టీలో చెంపదెబ్బలు



(మొదటి పేజీ తరువాయి)

సమక్షంలోనే ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఒకరినొకరు చేయిచేసుకోవడం ఇప్పుడు ట్రెండింగ్ ఇష్యూ. పూర్వా పరాల్లోకి వెళ్తే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున పోటీ చేసి గెలిచిన బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు సరితా తిరుపతయ్యకు అసలు పడటంలేదు.

ఈ క్రమంలో జిల్లాలో అధికారులు సరితా తిరుపతయ్యకు అధిక ప్రాధాన్యమివ్వడం ఎమ్మెల్యే బండ్లకు అసలు మింగుడుపడటంలేదు. దీంతో జిల్లాలో బండ్ల వర్సెస్ సరితా తిరుపతయ్యగా రాజకీయం మారిపోయింది. జిల్లా మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఈ ప్రయత్నాలన్నీ ఎలాంటి ఫలితం లేకుండానే జారిపోయాయి. ఇటీవల జరుగుతున్న కార్యక్రమాల్లో సరితా తిరుపతయ్యను స్టేజీ మీదకు రాకుండా,



ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారని, అయితే తన ముందే ఎంపీ మల్లు రవి ఆమెను వేదికపైకి పిలవకపోవడంతో తాజా కొట్లాటకు దారితీసింది.

భూభారతి అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో పాటు తిరుపతయ్యనూ ఎంపీ మల్లు రవి వేదిక మీదకు పిలిచారు. అయితే తనకంటే వారికే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారని అక్కడే బండ్ల నిలదీసినట్లు తెలిసింది. అక్కడే ఇరువురి మధ్య కాసేపు వాగ్వాదం జరిగిందట. అనంతరం కారులో వెళుతుండగా సహనం కోల్పోయిన ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే బండ్లను చెంపమీద గట్టిగా కొట్టినట్లు తెలుస్తోంది. హఠాత్పరిణామంతో షాక్‌కు గురైన కృష్ణమోహన్‌రెడ్డి తిరిగి ఎంపీపై దాడికి యత్నించినట్లు తెలుస్తోంది. ఊహించని పరిణామంతో షాక్ అయిన మంత్రి పొంగులేటి కారులో ముందు కూర్చొగా మౌనంగా ఉండిపోయారని, ఆపేందుకు కూడా యత్నించలేదని తెలుస్తోంది.

# పసలేదు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా ఫెయిల్ అంటూ కేసీఆర్ విమర్శలు చేసే క్రమంలో భూముల అమ్మకాల్లో ఏవి అమ్మాలో... ఏవి అమ్మకూడదో అన్న తెలివి కూడా లేదంటూ విమర్శించారు. యూనివర్సిటీ భూములమ్ముతారా అంటూ ప్రశ్నించారు. ఆయన సీఎంగా ఉండగానే అదే హెచ్‌సీయూ భూములను పలు సంస్థలకు కేటాయించిదం, ఓ దశలో ఉస్మానియా యూనివర్సిటీకి అంత భూమి ఎందుకంటూ తను చేసిన వ్యాఖ్యలను పలువురు గుర్తు చేస్తున్నారు. ఇక తన హయాంలో అమ్మిన భూముల సంగతి, ధరణి మాటున గల్లంతైన ప్రభుత్వ భూముల విషయం. ముఖ్యంగా ఎన్నికలకు ముందు సాగించిన కోకాపేట, మోకిల వంటి రూ.30 వేల కోట్ల విలువైన వేయి ఎకరాల భూ విక్రయాలు చర్చకు రాక తప్పదు. ఎన్నికలకు ముందు హడావుడిగా ఔటర్ టోల్ టెండర్ ఖరారు, గడువుకు 8 నెలల ముందుగానే మద్యం దుకాణాలకు కొత్త టెండర్ల వ్యవహారం కేసీఆర్ పాలనను ప్రశ్నిస్తూనే ఉంటాయి. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓ దశలో ధరణిని తన పాలనకు రెఫరెండంగా చెప్పుకున్న కేసీఆర్, రజతోత్సవ సభలో దాని గురించి గాని, తాను ప్రపంచ అద్భుత నిర్మాణంగా ప్రచారం చేసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు కూలిన ఘటనపై గానీ ప్రస్తావనే చేయకపోవడం చూస్తే కేసీఆర్‌ది దాటవేత రాజకీయమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే కృష్ణా, గోదావరి జలాల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం సాధించలేక పోతోందని గళమెత్తిన కేసీఆర్ రజతోత్సవ సభలో దాన్ని వల్లె వేయకపోవడం విస్మయపరచింది.

### కొరవడిన ఆత్మ విమర్శ !

ఇకపోతే 25 ఏళ్ళ రాజకీయ ప్రస్థానం రజతోత్సవ సభ వేళ పార్టీ జయాపజయాలపై పోస్టుమార్టం కరువై కేవలం బహిరంగ సభకు... అది కూడా ఏక వ్యక్తి కేసీఆర్ ప్రసంగానికే పరిమితమవ్వడం ఆ పార్టీ సంస్థాగత... సైద్ధాంతిక... ప్రజాస్వామిక బలహీనతలకు నిదర్శనంగా కనిపించిందంటున్నారు విశ్లేషకులు. ఇప్పటికే కుటుంబ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీకి రజతోత్సవ వేళ కూడా పార్టీ ప్రస్థానం పైన.. నిర్మాణ పరంగా ప్లీనరీ తరహా సమావేశాలు... సమీక్షలు లేకపోవడంతో పార్టీ పరాజయానికి ఆత్మవిమర్శ లోపించినట్టయింది. నిజానికి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి, పార్లమెంటు ఎన్నికల్లో సున్నా స్థానాలకు కారణాలపై కేసీఆర్ ప్రసంగంలో ఊసు కరువైంది. పైగా అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో సగం వరకు మార్చాలన్న నివేదికలను పట్టించుకోకుండా నన్ను చూసి ఓటేస్తారన్నట్లుగా ఎన్నికలకు వెళ్ళి పరాజయం పాలయ్యారు. ఇప్పటికీ ఆనాటి సిట్టింగ్ ఎమ్మెల్యేలతోనే పార్టీని నియోజకవర్గాల్లో నడిపిస్తున్నారు. రజతోత్సవ వేదిక పై కూడా అంతా పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన గులాబీ నేతలే దర్శనమిచ్చారు. అది చూసిన వారికి బీఆర్ఎస్ లో కొత్త నాయకత్వం... కొత్త ముఖాలు ఎప్పుడోనని ఎదురుచూస్తూ నిట్టూర్చకతప్పదు.

### నాటి హామీలను మరచి విమర్శలు !

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందన్న కేసీఆర్ వాటిని అమలు చేయలేక చతికిలపడిందంటూ విమర్శించారు. అదే సమయంలో తన ఉద్యమ కాలంతో పాటు పదేళ్ల తన ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీల అమలు అంశం ఎందుకు మర్చిపోయారన్న ప్రశ్న ఎదుర్కొనక తప్పదు. ప్రధానంగా దళిత సీఎం... దళితులకు 3 ఎకరాల భూమి... కేజీ టూ పీజీ ఉచిత విద్య... నిరుద్యోగ భృతి... మైనారిటీలకు 12 % , గిరిజనులకు 10 % రిజర్వేషన్లు వంటి హామీలు జనానికి గుర్తు రాక మానవు. ఇక సరిగ్గా ఎన్నికల ముందే తెచ్చిన బంధు పథకాలు ఆయన ఓట్ల పథకాలు గానే చూడక తప్పదు. అలాంటప్పుడు కాంగ్రెస్ హామీల అమలు వైఫల్యమే ఓ భారీ తప్పిదమన్నట్లుగా చెప్పడం కేసీఆర్ లాంటి నేత నుంచి వచ్చిన ఫక్తు రాజకీయ విమర్శలేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ హామీల అమలుకు ఇంకా మూడున్నర ఏళ్ల సమయం ఉందన్నది ఇక్కడ గమనార్హం. కేసీఆర్ చెబుతున్నట్లుగా కాంగ్రెస్ హామీలను చూసే జనం వారికి ఓటేశారా ? అంటే అది నిజంగా స్వీయ తప్పిదాలను కప్పిపుచ్చడమే అవుతుంది. కాంగ్రెస్ హామీల కంటే ఎక్కువగా కేసీఆర్ పదేళ్ల పాలన పైన వ్యతిరేకతతో పాటు ఆ నాటి బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల పైన ఉన్న వ్యతిరేకతనే పార్టీ ఓటమికి దారి తీసిందన్న విశ్లేషణల సంగతేంటి ?

### తన హయాంలో అవినీతి సంగతేమిటో !

పదేళ్ల పాలనలో అంతా సవ్యంగా సాగిందంటూ ఆత్మస్తుతి సాగించిన కేసీఆర్ కాంగ్రెస్ 15 నెలల పాలనలో తెలంగాణంతా నాశనమైపోయిందంటూ బాధపడ్డారు. కాంగ్రెస్ పాలన అంతా కమిషన్లు, అవినీతి అంటూ విమర్శలు చేశారు. అయితే కేసీఆర్ పదేళ్ల పాలనలో ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో, విద్యుత్ ఒప్పందాల్లో జరిగిన అవినీతి పైన సాగుతున్న విచారణలు, ఫార్ములా ఈ రేసు, గొర్రెల స్కామ్, సీఎంఆర్ఎఫ్ స్కామ్, టూరిజం స్కామ్, ధరణి స్కామ్, దళిత బంధు స్కామ్, చేప పిల్లల పంపిణీ స్కామ్ అంశాలు బీఆర్ఎస్ పదేళ్ల పాలన అవినీతిని నేటికీ సజీవంగానే నిలిపాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

### పోలీస్ శాఖ దుర్వినియోగం లో ఎవరెంత !

పోలీసులు అధికార పార్టీ అడుగులకు మడుగులొత్తుతున్నారనేది కేసీఆర్ చేసిన మరో విమర్శ. ఇందులోకి వెళితే కేసీఆర్ వ్యవహారం గురివింద గింజ సామెతను తలపిస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలోనూ పోలీస్ శాఖను ఏ ప్రభుత్వం దుర్వినియోగం చేయలేనంత గా... కేసీఆర్ దుర్వినియోగం చేశారన్నది బాధిత రాజకీయ వర్గాలకు బాగా అవగతమే. కేసీఆర్ లాగా పోలీస్ శాఖను వాడితే తెలంగాణ ఉద్యమాన్ని సమైక్య పాలకులు విజయవంతంగా అణచివేసి ఉండేవారేమోనంటారు. కేసీఆర్ పాలనను ప్రశ్నిస్తూ చేసిన ప్రతిపక్షాల ఆందోళనలపై పోలీసులను ప్రయోగించి గృహ నిర్బంధాలు... ధర్నా చౌక్ ఎత్తివేయడం... ఉద్యోగాలు పైన, పరీక్ష పత్రాల లీకేజీల పైన ఉద్యమించిన విద్యార్థులు, నిరుద్యోగుల పైన... ఆర్టీసీ ఉద్యమం పైన అణచివేతకు పాల్పడటం కేసీఆర్ మర్చిపోయినా... జనం, రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు, నిరుద్యోగులు మర్చిపోలేదు. ఇక ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పోలీసు శాఖ దుర్వినియోగం లో కేసీఆర్ పరాకాష్టకు నిలువెత్తు నిదర్శనం. మొయినాబాద్ ఫాం హౌస్ ఎపిసోడ్ తో కేసీఆర్ సాగించిన విన్యాసం... కోదండరామ్, బండి సంజయ్, రేవంత్ రెడ్డి ల పై అనుసరించిన నిర్బంధం పోలీసు శాఖ దుర్వినియోగానికి నిదర్శనాలు. ఇక మావోయిస్టులతో శాంతి చర్చలకు కేసీఆర్ బీఆర్ఎస్ రజతోత్సవ సభ వేదికగా మద్దతు పలకడం రాజకీయ ఎత్తుగడ గానే విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. తాను హయాంలో ఎన్ కౌంటర్లు జరగలేన్నట్లుగా కేసీఆర్ మావోయిస్టులపై ప్రేమ చూపించడం ప్రత్యర్థి పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ లను ఇరకాటం లోకి నెట్టే ఎత్తుగడ గానే విశ్లేషకులు భావిస్తున్నారు.

## దేశం గర్వించేలా అమరావతి నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకొనేలా, దేశం గర్వించేలా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం కానుందని అన్నారు. ప్రధాని మోడీ సమక్షంలో 2న జరిగే అమరావతి పనుల పునఃప్రారంభానికి పెద్ద సంఖ్యలో తరలిరావాని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్‌స్థాయి నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మే 2న అమరావతి పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. రూ.49,040 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. వీటితో పాటు- వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రంలో డీఆర్‌డీవో, డీపీఐపీ, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు మరో రూ.57,962 కోట్ల మేర శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయి. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల ప్రజలు, యువత ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని నిర్మాణం ఉంటుందని అన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చున్నారు.. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. వచ్చే మూడేళ్లలో అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత పాలకులు మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నిర్వీర్యం చేశారు. రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించింది. ఆర్థిక కష్టాలు ఎన్ని ఉన్నా.. పది నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యం పాటిస్తూ ముందుకు సాగుతాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. అభివృద్ధి అమరావతికే పరిమితం కాదు.. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి జరుగుతుంది. విశాఖలో టీసీఎస్ రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. భోగాపురం విమానాశ్రయాన్ని శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5వేల కోట్లు- పెట్టుబడులు పెట్టనుంది.

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు-పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ-స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు.

### తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు.




# వైభవంగా దేవినేని కుమారుడి వివాహం

## వధూవరులను ఆశీర్వదించిన రేవంత్

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు- తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.



# మోహన్ బాబుకు సుప్రీం షాక్

## ఉల్లంఘన కేసులో స్టేకు నిరాకరణ



న్యూఢిల్లీ,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ: సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్‌బాబు.. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.. ఇక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. ధర్నా జరిగినప్పుడు వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా..? అని మోహన్‌బాబు తరపు న్యాయవాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.. అయితే, తాను కాలేజీ నడుపుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని.. ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియామవాళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం తాము చేసిన ధర్నా ఎంసీసీ పరిధిలోకి రాదని.. చార్జ్‌షీట్‌లోనూ ఎంసీసీ ఉల్లంఘన కేసు తమపై మోపారని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు మోహన్ బాబు తరపు న్యాయవాది.. అయితే, ఈ కేసులో తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు..

# కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

### కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం

### కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్



అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

# కాళేశ్వరంపై విమర్శలు మానండి

### నిరుపయోగ ప్రాజెక్టుగా చిత్రీకరణ తగదు

### ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి

**నిజామాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించిందని, కానీ కాంగ్రెస్ పాలకులు దీనిని విఫల ప్రాజెక్టుగా చూపాలని చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కాళేశ్వరం ద్వారా మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరించిందని, ఎండా కాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగిందని అన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్లు దరిద్రం వదలిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటాయని అన్నారు. అన్నారం, మేడిగడ్డ, కన్నెపల్లి, సుందిళ్ల ఈ మారుమూల



గ్రామాలు నిన్నటి వరకు బాహ్య ప్రపంచానికి తెలియదని, ఈరోజు ఆ పల్లెల గురించి ప్రపంచం చెప్పుకుంటుందంటే ఆ గొప్పతనమంతా కేసీఆర్‌దే అన్నారు. 70 ఏళు ్లగా ఈ ప్రాంతాల మీదుగా గోదావరి జలాలు వృథాగా వెళ్లి సముద్ర గర్భంలో కలుస్తుంటే చూసుకుంటూ కూర్చున్న కాంగ్రెసోళ్లు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఇప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఎలా ఉన్నాయో అంతకంటే ఎక్కువ రెట్టింపు కాళేశ్వరంతో రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకూ ఆర్థిక వనరులను సమకూర్చాలన్నదే కేసీఆర్ లక్ష్యమ న్నారు. అందులో భాగంగానే రూ. 5 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారన్నారు.

# ఎండాకాలంలో జాగ్రత్తలు అవసరం

## ప్రజలకు వైద్యుల సూచన

**ఆదిలాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అయితే అకాల వర్షాలతో కొంత తగ్గినా మేలో ఎండలు మండిపోనున్నాయి. రానున్న రోజుల్లో పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరుగుతుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇటీవలి ఎండలకే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జిగను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది. భానుడి ప్రతాపానికి రహదారులపై జన సంచారం లేక నిర్మానుష్యంగా మారింది. చిన్న చిన్న పనిచేసే కార్మికులు వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఇళ్లల్లో శీతల యంత్రాలు, కూలర్ల వినియోగం విపరీతంగా పెరిగింది.

# అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు


## ముందు జాగ్రత్తలు అవసమన్న అధికారులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. దీనికి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఒక కారణమైతే.. అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం కారణంగా మవడం భారీ నష్టం సంభవిస్తోంది. గోదాములు, నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, చిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, గోదాములు, తాత్కాలిక పందిర్లలో ఎక్కువ ప్రమాదాలు విద్యుదాఘాతంతో జరిగే అవకాశం ఉంది. పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుని, అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలన్నారు. అధిక విద్యుత్తు వాడుతున్న పరిశ్రమలు వందల్లోనే ఉన్నాయి. వేసవిలో పరిశ్రమల్లో అజాగ్రత్త వహిస్తే భారీగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ఇలాంటి సమయంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్త పడితే ప్రమాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని అగ్నిమాపక అధికారులు అన్నారు. ఈ వేసవిలో ఆయా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన వస్తువులు, రసాయనాలు, త్వరగా మండే స్వభావం ఉన్న పరిశ్రమలు తప్పని సరిగా జనావాసాలకు దూరంగా పారిశ్రామిక ప్రాంతాల్లో మాత్రమే స్థాపించాలి. పరిశ్రమల్లో యంత్రాలకు, సరకు, ముడి సరకు నిల్వలను వేర్వేరు గదుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు అగ్ని కీలలు పరిశ్రమ మొత్తం వ్యాపించక ముందే పొగను గుర్తించి హెచ్చరించే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. నిప్పును గుర్తించగానే ఇతర కార్మికులను హెచ్చరించేందుకు అలారం అందుబాటులో ఉంది. పరిశ్రమలో కప్పుల నుంచి నీటి జల్లులు కురిపించే పరికరాలు లభిస్తున్నాయి. వీటితో పాటు అత్యాధునిక సాంకేతిక సాధనాలతో ప్రమాదాలను అరికట్టవచ్చిన అన్నారు. ఆయా పరిశ్రమలు లేదా సంస్థలు ఎండా కాలంలో ప్రమాదాల నివారణకు తగినంత నీరు, అగ్నిమాపక సాధనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

# సింగరేణి కార్మికుల శ్రమదోపిడీ

### కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుకు డిమాండ్

**కొత్తగూడెం, (క్రైమ్ మిర్రర్):** మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి. కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహిస్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ



ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ప్రపంచ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయ వనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్తాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఎక్స్‌ప్లోజివ్ ఘటనలో కోటి పరిహారం

### కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామన్న కంపెనీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో నిన్న జరిగిన భారీ పేలుడు ఘటనలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు కోల్పోవడం విషాదం రేపింది. దీంతో మృతుల కుటుంబాలకు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. అలాగే, బాధిత కుటుంబంలో ఒకరికి కంపెనీలో శాశ్వత ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, వేతనంతో కూడిన సెలవులు ఇచ్చేలా కంపెనీ అంగీకరించింది. యాదాద్రి జిల్లాలోని మోటకొండూరు మండలం కాటేపల్లిలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లోని 18ఏ బ్లాక్ భవనంలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే.

# సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం

### టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్



## ఎడిటోరియల్



## నలుగురు ముష్కరుల్లో ఒకడి గుర్తింపు

పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హాషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీంతో పాక్ సైన్యం కనుసన్నల్లోనే దాడులు జరుగుతున్నాయని రుజువయ్యింది. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడిం చాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు పేర్కొన్నాయి. ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను ఇప్పటికే భారత సైన్యం అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీక రించారని అధికారులు వెల్లడించారు. దీనిని బట్టి పాక్ కుతంత్రాలను గమనించవచ్చు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని దర్యాప్తు బృందానికి చెందిన ఓ అధికారి పత్రికలకు వెల్లడించారు. ఈనేపథ్యంలో ఉగ్రవాదులకు, పాక్ సైన్యానికి మధ్య ఉన్న సంబంధాలను ఇది తెలియజేస్తోందన్నారు. పాక్ పారా కమాండోలు అత్యాధునిక శిక్షణ పొందుతున్నారు. వీరు సంప్రదా యేతర యుద్ధతంత్రం, కోవర్ట్ ఆపరేషన్లలో దిట్టలు. శిక్షణలో వీరిని మానసికంగా.. శారీరకంగా బలోపేతం చేస్తారు. దీంతోపాటు- యుద్ధరంగంలో ఎత్తుగడలు కూడా నేర్పిస్తారు. వీరు అత్యాధునిక ఆయుధాల వినియోగంలోను, నేరుగా చేతులతో పోరాడటంలోను నిపుణులు. ఈ దాడిలో పాల్గొన్న వారిలో కొందరు గతంలో గగన్‌నగర్, గదర్‌బాల్ అడవుల్లో ఆరుగురు స్థానికేతరులు, ఒక డాక్టర్‌ను, ఇద్దరు సైనిక పోర్టర్లను హత్య చేసిన ఘటనల్లో పాల్గొన్నారు. మూసా మాత్రం ఈ మూడు దాడుల్లోను పాల్గొన్నాడు. ఇక జునైద్‌భట్, అర్బాజ్ మిర్ కూడా పాక్‌లో శిక్షణ పొందినట్లు- గుర్తించారు. పహల్గాంకు చేరుకునేందుకు దాదాపు 22 గంటల పాటు ట్రెక్కింగ్ చేసినట్లు దర్యాప్తులో తేలిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తమ ప్రణాళికను అమలుచేసేందుకు కోకెర్నాగ్ అడవుల నుంచి బైసరన్ లోయ వరకు కాలి నడకన వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయమే ఉగ్రమూకకు సైనిక శిక్షణ లభించిన అంశాన్ని తెలియ జేస్తోంది. ఇప్పటికే ఈ మూకను భారత సైన్యం వేటాడుతోంది. నాలుగుసార్లు త్రుటిలో వారు భద్రతా దళాల నుంచి తప్పించుకొన్నారు. మరికొన్ని రోజుల్లో దొరకవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈక్రమంలో వారిని కనుగొనేందుకు అడవుల్లో గాలిస్తున్నారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి తర్వాత భారత భద్రతా బలగాలు అప్రమత్త మయ్యాయి. ముష్కరులను పట్టుకునేందుకు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. పహల్గామ్ ఉగ్రదాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన పలు వీడియోలు, సమాచారం అందడంతో వాటి ఆధారంగా.. ఉగ్రవాదులను గుర్తించడానికి విచారణను వేగవంతం చేసింది. ఇందులోభాగంగా ఉగ్రదాడి ప్రదేశంలో సీన్ రీక్రియేట్ చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఆ సమయంలో ఉన్న పర్యాటకులు, స్థానిక ప్రజలను ప్రశ్నిస్తున్నారు. అక్కడ వారు తీసుకున్న ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో కశ్మీర్‌లో మరిన్ని ఉగ్ర దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. పహల్గాం దాడి అనంతరం కశ్మీరీ లోయలో స్లీపర్‌సెల్స్ యాక్టివేట్ అయినట్లు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాదుల ఇళ్లను సైన్యం పేల్చేస్తుండడంతో దానికి ప్రతీకారంగా వారు పెద్దఎత్తున దాడులకు ప్రణాళికలు రచిస్తున్నట్లు- తమకు సమాచారం అందిందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. స్థానిక ప్రజలు, పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని..ఎవరైనా అనుమానాస్పదం గా కనిపిస్తే భద్రతా బలగాలకు సమాచారం ఇవ్వాలని సూచించాయి. దీంతో ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కశ్మీర్ వ్యాప్తంగా ఉన్న మొత్తం 87 టూరిస్టు కేంద్రాల్లో 48 కేంద్రాలను మూసివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కశ్మీర్‌లోని ప్రధాన ప్రదేశాలు గుల్మార్గ్, సోనామార్గ్ దాల్ లేక్ ప్రాంతాలతో సహా పలు సున్నితమైన పర్యాటక ప్రదేశాల్లో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలను మోహరించాయి. ఏప్రిల్ 22న పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దీంతో అక్కడినుంచి పర్యాటకులను ప్రత్యేక విమానాల్లో తరలించి.. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. ప్రస్తుతం మళ్లీ పర్యాటకులు కశ్మీర్‌కు వస్తున్న నేపథ్యంలో నిఘా వర్గాలు తాజా హెచ్చరికలు చేశాయి.

## పాక్‌ను కోలుకోకుండా దెబ్బకొట్టాలి !

**ముల్లును ముల్లుతోనే తీయాలి. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా ఉండాలి. పాక్ ఏర్పడడమే మత ఛాందసవాందతో ఏర్పడింది. తాము భారత్‌ను చీల్చి ఏర్పడ్డామన్న జ్ఞానం వారిలో లేదు. అలాగే భారత్ భిక్షతో దేశంగా ఏర్పడ్డామన్న కృతజ్ఞత బంగ్లాదేశీయులకు లేదు. ఈ రెండు దేశాల్లో మిగిలిన అరకొర హిందువులను తన్ని తరిమేయడం..కశ్మీర్ సహా భారత్‌లో చిచ్చుపెట్టడం వీరి లక్ష్యంగా ఉంది. అది ఎప్పుడో రుజువయ్యింది.**

మనం శాంతి వచనాలు పలుకుతూ పోతే సమస్య పరిష్కారంకాదు. భారత్‌తో పెట్టుకుంటే అంతే సంగతులు అన్న విధంగా మన జవాబు ఉండాలి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. ఇలాంటి దెబ్బలు మనం కూడా కొట్టగలగాలి. నష్టం కలిగినా ఫర్వాలేదు. దేశాన్ని పటిష్టం చేసే క్రమంలో మనమంతా త్యాగాలకు సిద్ధపడాలి. ఈ దేశాన్ని వందలాది ఏళ్లుగా ఎందరో దాడులు చేసి ధ్వంసం చేశారు. మనలను బానిసలుగా మార్చారు. ఇవన్నీ మనకు గుణపాఠం కావాలి. ఇంకా దాడులను తట్టుకుంటూ పోదాం అన్న పద్దతి మాత్రం మంచిది కాదు. పహల్గాం దాడి జరిగి వారం రోజులు అవుతోంది. పాక్ నుంచి శిక్షణ పొందిన ముష్కరులే దాడికి కారణమని తేలింది. ముంబై దాడులు కావచ్చు..పుల్వామా దాడి కావచ్చు...పహల్గామ్ కావచ్చు.. అన్నీ పాక్ కుతంత్రాల వల్లనే జరిగిన ఘటనలు. అయినా దాయాది దేశానికి బుద్ధి రావడం లేదు. పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీనిని బట్టి పాక్ సైన్యంలో పనిచేసిన వారు ఆ తరవాత ఎలా ఉగ్రవాదులుగా మారుతున్నారో గమనించాలి. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు- పేర్కొన్నాయి. ఇప్పటికే భారత సైన్యం ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని సైన్యం ధృవీకరించింది. ఇంతకన్నా ఆధారాలు ఇక అవసరం లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్



ఎత్తేసిన తరవాత అక్కడ శాంతి నెలకొనడమే గాకుండా స్థానికులకు ఉపాధి దక్కుతోంది. పర్యాటకం పెరిగింది. అక్కడి యువతలో కూడా మార్పు వచ్చింది. వారంతా జనజీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. దీనిని విచ్చిన్నం చేసే పన్నాగమే ఉగ్రదాడి అని తేలింది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమానవీయమైనదే కాదు.... మనిషన్నవాడు చేసే పని కాదు. ఇది కేవలం రాక్షస జాతి మాత్రమే చేస్తుంది. పాక్ పెంచి పోషిస్తున్న రాక్షసులు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందుకుమనం కూడా సన్నద్ధం కావాలి. మరణించిన వారి ఆత్మకు శాంతి జరగాలి. ఉగ్రమూకలను చీల్చి చెండాడం ద్వారా మన సత్తా చాటాలి. అలాగే కాశ్మీర్‌లో ఉంటూ...ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న కొందరు పాక్ సానుభూతిపరులను కూడా గుర్తించి కఠినంగా శిక్షించాలి. వారిని కూడా ఉగ్రదాడులకు బాధ్యులను చేయాలి. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులను హతమార్చిన ఘటనను ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు అన్నీ తీవ్రంగా నిరసించాయి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్)ను, దానికి సహకారం అందించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదను

కుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని తక్షణ చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే అయినా సరిపోవని గుర్తించాలి. ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసన కారణంగా దాడులకు తక్షణ చర్యలు ఉండాలి. ఇప్పటికే కాశ్మీర్‌లో వేలాదిమంది పౌరులు, సైనికులు నేలకొరిగారు. వేలాదిమందిని హత్యలు చేశాలరు. లక్షల మందిని మత మార్పిళ్లు చేశారు. ఇవన్నీ గమనించిన తరవాతనే కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఎత్తేసింది. దీంతో సాధారణస్థితికి వచ్చి కాశ్మీర్ పర్యాటకంగా మళ్లీ చిగురించింది. దీనిని జీర్ణించుకోలేని పాక్ పాపాల భైరవులు దాడులకు తెగించారు. ఈ క్రమంలో అసవరమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇక పాక్‌ను ఎంతమాత్రం నమ్మరాదు. పాముకు పాలుపోసి పెంచినట్లుగా మన గత పాలకులు పాక్ పాలకులకు చేయూతను ఇచ్చారు. అందువల్ల మనం ఎంతమాత్రం ఉపేక్షించరాదు. కష్టమైనా, నష్టమైనా దేశాన్ని ఏకతాటిపైకి తీసుకుని రావాలి. రాజకీయపార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి పాక్‌కు గుణపాఠం చెప్పే ప్రయత్నాలకు బేషరతు మద్దతు పలకాలి. అలాగే పాక్ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రతీకార చర్యలు ఉండాలి. అప్పుడే భారత్‌కు శాంతి. గత కొన్నేళ్లుగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది.

---

## పాక్ పాచికల్ని పారనీయొద్దు!

ఎట్టకేలకు పాకిస్తాన్ తన ముసుగును తొలగించింది. ఉగ్రవాద ముఠాలను పాలుపోసి పెంచి పెద్దచేసింది తామేనని అధికారికంగా అంగీకరించినట్లయింది. పాకిస్తాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ రెండు రోజుల క్రితం 'స్కైన్యూస్' ప్రతినిధితో మాట్లాడుతూ అమెరికా కోసం, పశ్చిమ రాజ్యాల కోసం తామీ 'చెత్తపని'ని చేయవలసి వచ్చిందని అంగీకరించారు. అయితే పహల్‌గామ్ ఉగ్రదాడి వెనుక తమ హస్తం లేదని పాత పద్ధతిలోనే బుకాయించే ప్రయత్నం చేశారు. ఈ బుకాయింపునకు పెద్దగా విలువుండదు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించింది తామేనని అంగీకరించిన తర్వాత వారి కార్యకలాపాలతో తమకు సంబంధం లేదని వాదిస్తే అంగీకరించడానికి ఎవరూ సిద్ధంగా ఉండరు. భారత్‌పైకి ఉగ్ర ముఠాలను ఉసిగొలిపే అవసరం కూడా పాకిస్తాన్‌కే ఉన్నది. ఇప్పుడదొక విఫల రాజ్యంగా ప్రపంచం ముందు నిలబడి ఉన్నది. ఎన్నడూ రాజకీయ సుస్థిరత లేదు. చెప్పుకోదగిన ఆర్థికాభివృద్ధీ లేదు. తరచుగా మిలిటరీ పాలకుల పెత్తనానికి తలొగ్గే దుఃస్థితి. ప్రజాస్వామ్యం ఒక మేడిపండు చందం. 'ద్విజాతి' సిద్ధాంతం అనే విద్వేషపు విత్తనంతో మొలకెత్తిన పాకిస్తాన్ వటవృక్షంగా మారి పిశాచ గణాలకు ఆశ్రయమిస్తున్నది. ముస్లిములు ఒక జాతి, హిందువులు మరొక జాతి అన్నదే ఈ ద్విజాతి సిద్ధాంతం. ఇదొక అసహజమైన భావన. ఒకే ప్రాంతం, ఒకే చరిత్ర, ఉమ్మడి అనుభవాలు, ఆచార వ్యవహారాలు మొదలైన వాటి ప్రాతిపదికపై ఒక జాతిని గుర్తిస్తారు. వీటికి పాలనాపరమైన, చట్టపరమైన అంశాలు కూడా తోడు కావచ్చు. కానీ మతాన్నే జాతిగా భావించే ఆలోచనాధోరణి నుంచి ఇంకా పాకిస్తాన్ బయటపడలేదు.

పది రోజుల కిందటి పాకిస్తాన్ ఆర్మీ ఛీఫ్, డిఫ్యాక్టో పాలకుడైన అసీమ్ మునీర్ ఉపన్యాసాన్ని గమనిస్తే సమీప భవిష్యత్తులో ఆ దేశం ఈ ఆలోచన నుంచి బయటపడే అవకాశం లేదని అర్థమవుతుంది. ప్రవాసీ పాక్ వ్యాపారవేత్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'పాకిస్తాన్ పుట్టుక గురించి మీ పిల్లలకు చెప్పండి, ఆ తర్వాతి తరాలకు కూడా చెప్పండి. ముస్లింలు వేరనీ, హిందువులు వేరనీ చెప్పండి. మన ద్విజాతి సిద్ధాంతం గురించి చెప్పండ'ని సభికులకు ఆయన నూరిపోశారు. కశ్మీర్ సమస్యను ఎప్పటికీ విడిచిపెట్టబోమనీ, అది తమ జీవనాడని కూడా ఆయన రెచ్చగొట్టారు. ఇది జరిగిన వారం రోజులకే పహల్‌గామ్ దాడి జరగడం గమనార్హం. రెండు ప్రయోజనాల్ని ఆశించి పాకిస్తాన్ పాలకులు ఈ ద్విజాతి విద్వేష భావజాలాన్నీ, కశ్మీర్ అంశాన్నీ జ్వలింపజేస్తున్నారనుకోవాలి. స్వదేశీ పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించి వారి భావోద్వేగాలను భారత్‌కు వ్యతిరేకంగా రెచ్చగొట్టడం మొదటిది. ఇక రెండవది %-% భారతదేశ ప్రజలను కూడా మత ప్రాతిపదికన విడదీసి, ఈ దేశాన్ని అస్థిరత పాలు చేయాలని భావించడం. భారత ప్రజలు కూడా మత ప్రాతిపదికపై విడిపోయి విద్వేషాలు వెదజల్లుకుంటే పాకిస్తాన్ పన్నిన ఉచ్చులో చిక్కుకున్నట్టే!

పాకిస్తాన్ ప్రస్థానానికి భిన్నంగా భారత్ తన ప్రయాణాన్ని ప్రారంభించింది. లౌకిక, ప్రజాస్వామిక రాజ్యంగా అది తనను తాను ఆవిష్కరించుకున్నది. 'భారతీయులమైన మేము' అంటూ తన రాజ్యాంగ రచనను ప్రారంభించిందే తప్ప విభజన నామవాచకాలను వాడలేదు. దేశం పేరును 'హిందూస్థాన్' అని ప్రకటించాలని కొన్ని వర్గాలు డిమాండ్ చేసినప్పటికీ రాజ్యాంగ సభలోని సభ్యులెవరూ దాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. ఇండియా లేదా భారత్ అనే పేర్లపైనే సభ్యులు రెండుగా విడిపోయారు. చివరకు 'ఇండియా, దటీజ్ భారత్' అనే అంబేడ్కర్ సూచించిన పదబంధాన్ని అందరూ ఆమోదించారు. హెచ్.వి. కామత్ ఒక్కరే తొలుత 'హింద్' అనే పేరును ప్రతిపాదించి, ఆయనే ఉపసంహరించుకున్నారు. ఆ రకంగా భారత రాజ్యాంగంలో 'ఇండియా, దటీజ్ భారత్ షల్ బీ ఏ యూనియన్ ఆఫ్ స్టేట్స్' అనే వాక్యం ఒకటవ అధికరణంగా చేరింది. బహువిధమైన సువిశాల భారతదేశ భిన్నత్వంలో ఏకత్వానికి ఈ మొదటి అధికరణం అద్దంపట్టింది. హిందూయిజం కూడా దాని అంతస్సారంలో భిన్నత్వంలో ఏకత్వమేనని ప్రముఖ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అభిప్రాయపడ్డారు. దాన్నాయన ఒక మతంగా కాకుండా హిందూ జీవన విధానంగా పరిగణించిన విషయం తెలిసిందే. ఈ జీవన విధానంలో భిన్న ఆచార వ్యవహారాలు కలిగిన స్రవంతులు కలిసి ప్రయాణిస్తాయి. సహజీవనం చేస్తాయి. భారతీయత కూడా అంతే! కశ్మీరియత్ కూడా అంతే! కశ్మీరీ హిందూ, ముస్లింల మధ్య ఒకప్పటి మత సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం, ఉమ్మడి పండుగలు, ఉత్సవాలు, సూఫీ %-% భక్తి ఉద్యమాల ప్రభావం, లౌకిక భావాలు కలగలిసిన జీవన విధానమే 'కశ్మీరియత్'గా భావిస్తారు.



కశ్మీరీ యువత స్వతంత్ర భావాలను పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం హైజాక్ చేసిన తర్వాత కూడా, కశ్మీరీ పండితులను ఈ ఉగ్రవాదం లోయ నుంచి తరిమేసిన తర్వాత కూడా, భారత్ సైన్యాలు కశ్మీర్ లోయను ఒక బందీఖానాగా మార్చి పౌరహక్కుల్ని ఉక్కు పాదాలతో తొక్కేసిన తర్వాత కూడా, ఆర్టికల్ 370 రద్దు ద్వారా ఆ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక ప్రతిపత్తిని ఊడబెరికిన తర్వాత కూడా, ఆ రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసి, కనీస రాష్ట్ర హోదాను లాగేసుకున్న తర్వాత కూడా 'కశ్మీరియత్' సజీవంగా నిలిచే ఉందని మొన్నటి దాడి సందర్భంగా జరిగిన పరిణామాలు నిరూపించాయి. ఉగ్రవాద మూకలు అమాయక పర్యాటకుల మీద తుపాకులతో తూటాలు కురిపిస్తుంటే వాళ్లను కాపాడేందుకు చావుకు తెగించి ముష్కర మూకను ప్రతిఘటించి ప్రాణాలు బలిపెట్టిన సయ్యద్ హుస్సేన్ సజీవ కశ్మీరియత్‌కు ప్రతీక. ఆ దాడి నుంచి తప్పించుకున్నవారు తమకు అండగా నిలబడి కాపాడిన కశ్మీరీ ముస్లిం యువత మానవత గురించి కథలు కథలుగా చెబుతున్నారు. ఆ రాష్ట్రానికి పర్యాటకులుగా వెళ్లినవారు ఘటన తర్వాత బిక్కుబిక్కుమంటున్న వేళ వందలాది ముస్లిం గృహస్థులు వారికి తోడుగా నిలబడి ఆశ్రయం కల్పించారనీ, సాదరంగా సాగనంపారనీ కూడా వార్తలొస్తున్నాయి.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 30(క్రైమ్ మిర్రర్):** మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్సవం అభివృద్ధి పదార్థ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంస్థాన్ నారాయణపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, బాలు నాయక్, రాచకొండ రమేష్ బాబు , ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రమేష్ నాయక్, మారగోని శంకర్ గౌడ్, శంకర్ నాయక్,జిల్లా నాయకులు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








# పదవ తరగతిలో సిద్దిపేట జిల్లా రెండవ స్థానం...

### అత్యధిక మార్కులు సాధించిన పిల్లి శ్రీజ

### విద్యార్థినిని అభినందించిన ప్రధానోపాధ్యాయులు దేశి రెడ్డి.

కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్): సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం నర్మేట గ్రామానికి చెందిన పిల్లి శ్రీజ జిల్లా స్థాయిలో రెండవ స్థానం సంపాదించడం గర్వంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేశి రెడ్డి అన్నారు. 2024-25 విద్యా సంవత్సరం లో జెడ్పిహెచ్ఎస్ నర్మేట పాఠశాల 56 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరవ్వగా 54 మంది ఉత్తీర్ణత (96%) సాధించారు. పిల్లి శ్రీజ జిల్లా స్థాయిలో 564 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో రెండవ స్థానం , మండలంలో మొదటి స్థానం సంపాదించి టాపర్ గా నిలిచారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందిస్తూ అందుకు సహకరించిన వారి తల్లిదండ్రులకు ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్ లో ఈ విద్యార్థులు మరింత అద్భుతమైన ఫలితాలు పొందాలని మనసారా ఆకాంక్షిస్తూ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయబృందం జడ్పిహెచ్ఎస్ నర్మేట పాఠశాల అభినందించారు.

# సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు..!

### ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో జిల్లా మండలస్థాయి మార్కులు..!

### ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ అబ్దుల్ రహమాన్...!




క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: పదో తరగతి ఫలితాల్లో వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయ దుందుబి మోగించారు. బుధవారం విడుదలైన టెన్త్ రిజల్ట్ లో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలకు చెందిన విద్యార్థులు కార్తీక్ 600/682,దినేష్ 600/564 మార్కులు సాధించారు. అదేవిధంగా ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఏక్ మామిడి విద్యార్థి శ్రీహర్ష 600/535 మార్కులు ఎల్లకొండ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సాదియా బేగం 600/515,పడిగోముల సాహితి 600/508, ఏక్ మామిడి పాఠశాల విద్యార్థిని లిఖిత 600/500 మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులను మండల విద్యాధికారి అబ్దుల్ రహమాన్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆలోచన చేసి స్థానికంగా అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చాలని కోరారు.



# వేలాడుతున్న విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరింపజేసిన బీఆర్ఎస్ నాయకులు

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పర్యటనలు చేపట్టి వాటిని తెలుసుకోని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని మణికొండ మున్సిపలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు. గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ఈ నెల 22వ తేదీన సెక్రటేరియట్ కాలనీ అంతర్గత వీధి నెంబర్ 8లో గల నందనా రెసిడెన్సీ ముందు ప్రధాన సమస్యగా ఎల్టీ విద్యుత్ వైర్లు చేతికందే విధంగా వెలాడుతున్నాయని దీన్ని వల్ల ప్రాణనష్టం జరిగే ఆస్కారం ఎంతైనా ఉందని అందుకు ప్రత్యక్షంగా ఊర పిచ్చుకలు రోజూ చనిపోతున్నాయని బాధపడుతూ విషయాన్ని అసిస్టెంట్ ఇంజనీర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఆయన సానుకూలంగా స్పందించి వేలాడుతున్న వైర్లను సరిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో అందే లక్ష్మణరావు, సంఘం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# మణికొండ గోల్డెన్ టెంపుల్‌లో రెండు వేల రూపాయల చొప్పున స్వయంపాకం కిట్స్ అందజేత



గండిపేట్(క్రైం మిర్రర్): అక్షయ తృతీయ సందర్భంగా అరుణాచల సేవా సతత్సంగం వారు 100 మంది బ్రాహ్మణులకు, 200 మంది గోశాల కార్మికులకు రెండు వేల రూపాయల స్వయంపాకం కిట్స్ దానం చేశారు. మణికొండ గోల్డెన్ టెంపుల్‌లో అక్షయ తృతీయ బంగారం కొన లేని వారికి దానం చేయాలని లేదా బంగారంతతో సమానం అయిన వస్తువులను కోని దానం చేయాలని ఉండడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, స్రావం, మాల్యాద్రి నాయుడు, అరుణాచల సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో పర్యటించిన జీహెచ్ఎంసీ కమీషనర్ సి.వి.కర్ణన్



గండిపేట్(క్రైం మిర్రర్): అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు. ఆరాంఘర్ నుంచి జూపార్క్ వరకు చేపట్టిన ఫ్లై ఓవర్, శాస్త్రీపురం ఆర్ఓబీ పనులను పరిశీలించారు. ఆరాంఘర్ అప్ ర్యాంపు, డౌన్ ర్యాంప్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆప్, డౌన్ ర్యాంపుల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలన్నారు. శాస్త్రీపురం ఆర్ఓబీ పనులను, రైల్వే పోర్షన్ పనులను, రైల్వే సీఈ సమన్వయంతో పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను కోరారు. రైల్వే పోర్షన్ పనులు పూర్తి చేసిన తరువాత మిగితా పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అలాగే మిరాళం ట్యాంక్ సమీపంలోని సెకండరీ చెత్త సేకరణ, బదిలీ పాయింట్‌లను సందర్శించరు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ వెంకన్న, సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్, సీపీ, ప్రాజెక్ట డివిజన్ సిబ్బంది, ఈఈ, రాంకీ బృందం తదితరులు పాల్గొన్నారు.




# టెన్త్ ఫలితాల్లో మణికొండ హై స్కూల్ ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన రామకృష్ణారెడ్డి





గండిపేట్(క్రైం మిర్రర్): పదవ తరగతి ఫలితాలలో మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. స్కూల్ ప్రథమ స్తానంలో రేష్మా(544) సాధించింది. ద్వితీయ స్థానంలో స్వాతి(539), తృతీయ స్థానంలో సాయిప్రియా(535) మార్కులు సాధించారు. మొత్తం ఎనిమిది మంది విద్యార్థులు 500 మార్కులు సాధించారని 490ఆపైన 15 మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. పాఠశాల విద్యార్థులకు మాజీ కౌన్సిలర్ లీడర్ రామకృష్ణారెడ్డి స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బుద్దోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఏర్పుల కుమార్, లక్ష్మీశ్రీ, నాయకులు శ్రావణ్‌కుమార్, భారత్‌రెడ్డి, చంద్రశేఖర్, శివగంగా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మణికొండలో ఏవివోపిఏ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి కేంద్రం ప్రారంభం

గండిపేట్(క్రైం మిర్రర్): మణికొండలో ఏవివోపిఏ ఆధ్వర్యంలో అక్షయ తృతీయ సందర్భంగా మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నాలుగు చోట్ల ఈ పంపిణి చేపట్టారు. అక్షయము అంటే శ్రేయస్సు, ఆశ, ఆనంద, విజయం ఎప్పటికి తరిగిపోనిది అని అర్థం, తృతీయ అంటే చంద్రుని యొక్క మూడవ దశ అని అర్థం అన్నారు. అలాగే పురాణాల ప్రకారం ఈరోజు ఉన్నటువంటి ప్రాముఖ్యతను గుర్తించి కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవపా రంగారెడ్డి జిల్లా అ్యధ్యక్షుడు బొడ్డు శ్రీధర్, మహిళా అధ్యక్షురాలు శ్రవంతి, చైతన్య, ప్రణిత్ తదితరులున్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 గురువారం 1-5-2025

## రౌడీషీటర్‌కు 15 సంవత్సరాల కారాగార శిక్ష

గండిపేట్(క్రైం మిర్రర్): ఓ రౌడీషీటర్‌కు రంగారెడ్డి జిల్లా కోర్టు 15 సంవత్సరాల కారాగార శిక్ష విధించింది. రాజేంద్రనగర్ రౌడీషీటర్‌గా ఉన్న ఖూనీగౌస్ నేరాలకు గాను ఈ శిక్షణను ఖరారు చేశారు. రాజేంద్రనగర్‌లో పోలీసులకు ఇన్‌పార్మర్‌గా మారాడంటూ చింతల్‌మెట్‌కు చెందిన ఓ వ్యక్తిని అతి దారుణంగా హత్య చేసి మూసీలో ఖూనీగౌస్ పడేశాడని పట్టపగలే చింత్‌మెట్‌లోని ఓ ఇంటికి నిప్పు పెట్టిన ఘటనలో సైతం నేరస్తుడిగా ఉన్నాడు. సాలర్‌జంగ్ మ్యూజియంలో బంగారు టిఫిన్ బాక్సును దొంగలించి వారం రోజుల పాటు దొంగలించిన టిఫిన్ బాక్సులో భజనం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఖూనీగౌస్ చేసిన నేరాలకు గాను కోర్టు 15 ఎండ్ల కారాగార శిక్షను ఖరారు చేసింది.

## భూ భారతి చట్టంతో రైతులకు మేలు జరుగుతుంది

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్





గండిపేట్(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ కార్యాలయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన తెలంగాణ భూ భారతి ఆర్‌వోఆర్ కొత్త చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదాభాయ్ నామ వివిధ అన్ని రకాల పనులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్‌వోఆర్ చట్ట ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్, రాములు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణి



గండిపేట్(క్రైం మిర్రర్): రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్‌లో 462 షాదీముబారక్, 102 కళ్యాణలక్ష్మి మొత్తం 564 చెక్కులను బుధవారం లబ్ధిదారులకు ఆయన అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోని ఆర్థికంగా లబ్ధిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకట్ రెడ్డి,తహసిల్దార్ రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు కుమార్ గౌడ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ధనంజయ్, నాయకులు ప్రేమ్ గౌడ్,కళ్లెం లక్ష్మారెడ్డి, యంజాల శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.



## భారత వ్యవసాయ పరిశోధన మండలి డిప్యూటీ డైరెక్టర్స్‌తో

# కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సమీక్షా సమావేశం



గండిపేట్(క్రైం మిర్రర్): దేశ వ్యవసాయ రంగానికి వ్యవసాయ పరిశోధన ప్రధానమైనది, దీనిని మరింత బలోపేతం చేయడానికి మరియు వ్యవసాయ పరిశోధన రంగంలో ఆవిష్కరణలను తీసుకురావడానికి అలాగే ప్రస్తుత పథకాలు, కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసీఏఆర్) డిప్యూటీ డైరెక్టర్స్ జనరల్‌తో మారథాన్ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ ముఖ్యమైన సమావేశం న్యూఢిల్లీలోని ఎన్ఏఎస్‌సీ కాంప్లెక్స్‌లోని బోర్డు గదిలో జరిగింది. సమావేశంలో, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ ఐసీఏఆర్‌లోని వివిధ విభాగాలు నిర్వహిస్తున్న పరిశోధన ప్రయోగాల గురించి సమాచారం తీసుకున్నారు. భవిష్యత్తు వ్యూహాల గురించి వివరణాత్మక మార్గదర్శకత్వం ఇచ్చారు.

**రైతుల శ్రేయస్సు లక్ష్యం....**

రైతుల శ్రేయస్సు లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని చివరి వరుస రైతు సంపన్నుడైనప్పుడే నిజంగా అభివృద్ధి చెందిన భారతదేశం అనే సంకల్పం నెరవేరుతుందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.ప్రధాన పంటల ఉత్పాదకత, ఉత్పత్తిని పెంచడానికి మెరుగైన విత్తన రకాలను అభివృద్ధి చేయడంపై నొక్కిచెప్పారు. వ్యవసాయ పురోగతిలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, రాబోయే సంవత్సరాల్లో మంచి ఫలితాలను సాధించడాని అన్నారు.

**భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికపై చర్చ...**

పంట విభాగం ద్వారా ఒక ప్రజెంటేషన్,దీనిలో ఆహార ఉత్పత్తికి మంచి విత్తనాలతో పాటు మొత్తం అంశాలపై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను వివరంగా చర్చించారు.కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రకటన (2025-26)లోని నాలుగు ప్రధాన ప్రకటనలపై వేగవంతమైన పురోగతితో పనిచేయాలని కోరారు.వీటిలో పప్పుధాన్యాలలో స్వయం సమృద్ధి, అధిక దిగుబడినిచ్చే విత్తనాలపై జాతీయ మిషన్, పత్తి ఉత్పాదకత కోసం మిషన్, పంటల జెర్మ్ప్లాజమ్ కోసం జీన్ బ్యాంక్ ఉన్నాయి అన్నారు.

**మంచి విత్తన రకాలకు ప్రాధాన్యత మరియు అంకితభావంతో పనిచేయండి...**

మంచి నాణ్యత గల విత్తనాలను అభివృద్ధి చేయడానికి పూర్తి ప్రాధాన్యత,అంకితభావంతో పనిచేయాలని కేంద్ర మంత్రి చౌహాన్ ఆదేశించారు. పప్పు ధాన్యాలలో రిడ్జ్ రకాన్ని అభివృద్ధి చేయడంపై కూడా ప్రాధాన్యత ఇవ్వబడిందన్నారు. పప్పు ధాన్యాలను ప్రోత్సహించడానికి శాస్త్రీయ విధానం ఎలా ఉంటుందో అనే దిశలో పని జరగాలని చౌహాన్ అన్నారు. సోయాబీన్ సాగును ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి పెడుతూ వ్యవసాయ మంత్రి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వ్యవసాయ మంత్రులతో ఈ దిశలో చర్చలు జరిపినట్లు మాట్లాడారు. ఖరీఫ్ పంట విత్తే సమయంలో సోయాబీన్ సాగును ప్రోత్సహించడానికి అన్ని ప్రయత్నాలు చేయాలని కేంద్ర మంత్రి పిలుపునిచ్చారు. సోయాబీన్ ఉత్పత్తి పట్ల రైతుల ఆసక్తిని పెంచడానికి విస్తృత స్థాయిలో ప్రజా అవగాహన ప్రచారాన్ని నిర్వహించన్నారు.

**రైతులకు త్వరగా చేరువయ్యేలా కొత్త విత్తన రకాలు..**

కొత్త రకాల విత్తనాలను అభివృద్ధి చేయడానికి, అవి రైతులకు త్వరగా చేరేలా చూసుకోవడానికి ప్రయత్నాలు జరగాలని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విత్తన కేంద్రాలు వాటి పనిలో ప్రభావవంతమైన పాత్ర పోషించాలన్నారు. ముఖ్యంగా, సాంకేతికత ప్రయోజనాలు చిన్న, సన్నకారు రైతులకు వీలైనంత త్వరగా చేరేలా చూసుకోవాలన్నారు. రైతుల పొలాల్లోనే భూసార పరీక్షలు నిర్వహించడానికి ప్రయత్నాలు చేయాలన్నారు. గోధుమలు, బియ్యంతో పాటు పప్పు ధాన్యాలు, నూనె గింజలు, ముతక ధాన్యాల ఉత్పత్తిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చౌహాన్ అన్నారు. పురుగుమందుల సరైన వాడకంపై కూడా కేంద్ర మంత్రి నొక్కి చెప్పారు. పురుగుమందులకు సంబంధించి మరిన్ని పరిశోధనలు, క్రమబద్ధమైన పరిశోధనలు అవసరమని ఆయన అన్నారు. రైతుల సొంత పొలాల్లోనే భూసార పరీక్షలు చేయించుకునేందుకు కృషి చేయాలని, అలా చేయడం వల్ల రైతులు ఆసక్తితో వ్యవసాయం చేయడానికి చొరవ చూపడానికి సహాయపడుతుందని చౌహాన్ అన్నారు.

పొలాన్ని మార్కెట్ గొలుసుగా మార్చడం...

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ కూడా గ్రామ స్థాయిలో వ్యవసాయం నుండి మార్కెట్ గొలుసును నిర్వహించడానికి జరుగుతున్న ప్రయత్నాల గురించి మాట్లాడారు. వ్యవసాయ కమిటీల క్రియాశీల పాత్రను నొక్కి చెప్పారు. చిన్న రైతుల కోసం నమూనా పొలాలను అభివృద్ధి చేయడం, ఈ కాలంలో శివరాజ్ సింగ్ చౌహాన్ వాతావరణ మార్పులకు అనుకూలమైన వ్యవసాయం, చిన్న రైతుల కోసం నమూనా పొలాలను అభివృద్ధి చేయడం, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సహజ వ్యవసాయ ఉత్పత్తులను ధృవీకరించే ఏర్పాట్లు, చిన్న రైతులను వ్యవసాయంతో పాటు పశుసంవర్ధకంతో అనుసంధానించే ప్రయత్నాలు, మత్స్య సంపద, తేనెటీగల పెంపకం, పశుగ్రాసం ఉత్పత్తిని పెంచే అవకాశాలను అన్వేషించడం, సహజ వ్యవసాయం కోసం ప్రత్యేక రకాల విత్తనాల ఉత్పత్తి, పొడి వర్షాధార వ్యవసాయ నిర్వహణలో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖతో సమన్వయంతో పనిచేయడం, నేల ఆరోగ్య కార్డు మరియు రైతుల అవసరాలను అనుసంధానించడం ద్వారా పనిచేయడం, వాతావరణ పరిరక్షణ కోసం వెదురు మరియు చెట్లను పెంచడానికి రైతులను ప్రోత్సహించడం, భూసార పరీక్షా కిట్, సాంకేతికత ప్రభావం యొక్క ప్రామాణిక మూల్యాంకనం, రైతుల సరైన శిక్షణ మరియు నైపుణ్య అభివృద్ధి, భాగస్వామ్యంతో పాత్రను సమర్థవంతంగా చేయన్నారు.


కృషి విజ్ఞాన కేంద్రాల ముఖ్యమైన పాత్ర...

కెవికె పాత్రను నొక్కి చెబుతూ, రైతులను శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించడంలో కృషి విజ్ఞాన కేంద్రాల కంటే ముఖ్యమైన పాత్ర ఎవరికీ లేదని అన్నారు. పని పనితీరులో సమస్యలు ఎదుర్కొంటున్న కెవికెలలో వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించడం ద్వారా పని పనితీరును మెరుగుపరచడానికి ప్రయత్నాలు చేయాలన్నారు. కెవికె తన పరిధిని సామాన్య రైతులకు కూడా విస్తరించాలని అన్నారు. వ్యవసాయ పరిశోధన పూర్తి సమన్వయంతో కింది స్థాయిలకు చేరేలా చూసుకోవాలి, డిమాండ్ ఆధారిత సేవలను కెవికె ఎలా అందించగలదో తెలుసుకోవడానికి ఒక యంత్రాంగాన్ని కూడా రూపొందించాలని ఆయన అన్నారు. వ్యవసాయ విస్తరణ కోసం మహిళలు, యువత మరింత ఎక్కువగా పాల్గొనాలన్నారు. కెవికె యొక్క ప్రభావ అంచనా వ్యవస్థ కూడా ఉండాలన్నారు. కెవికెను బహుళార్థసాధకంగా మార్చడంతో పాటు, ప్రతి కెవికెలో ఒక బ్లాక్‌ను సహజ వ్యవసాయం కోసం కేటాయించాలనే ఆలోచనను కూడా ముందుకు తీసుకురావాలి. ఈ సమావేశంలో ఐసిఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.ఎల్. జాట్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్స్, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్స్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



## బుద్వేల్ మానసహిల్స్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

గండిపేట్(క్రైం మిర్రర్): ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని టౌన్‌ప్లానింగ్ అధికారులు సూచించారు. బుద్వేల్ గ్రామంలోని మానస హిల్స్ ప్రాంతంలో అక్రమంగా వెలిసిన నిర్మాణాలను బుధవారం అధికారులు కూల్చివేశారు. పోలీసుల భారీ బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను జేసీబీల సహాయంతో నెలమట్టం చేశారు. ప్రభుత్వ స్థలాలను కాపాడుతున్నామన్నారు. అందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే వాటిని గుర్తించి కూల్చివేస్తామన్నారు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.





## ఎస్ఎస్‌సీ రిజల్ట్‌లో నాగార్జున స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థులు కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు స్యాధిస్తారని నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ పూర్ణిమ అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో నాగార్జున స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన రశ్మిత, దిలీప్‌కుమార్‌ల కుమారుడు అనిరుద్ నిరుపేద కుటుంబానికి చెందినవాడు. తల్లిదండ్రులు బ్రతుకుదెరువు కోసం వచ్చి నార్సింగి ప్రాంతంలో ఉంటున్నారు. అనిరుద్ క్లాస్‌లో ఫస్ట్ వస్తూ పదవ తరగతిలో టాపర్‌గా నిఆలిచాడు. అనిరుద్ పదవ తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో నిలిచినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ ఉషారాణి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# పది ఫలితాల్లో సత్తాచాటిన మణికొండ శ్రీ గాయత్రీ ఈ టెక్నో స్కూల్ విద్యార్థులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ శ్రీ గాయత్రీ ఈ టెక్నో స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. పాఠశాలలో చదివిన అందరూ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి వంద శాతం రిజల్ట్ పాస్ అయ్యారన్నారు. ఆరు మంది10/10 జీపీఏ, 18 మంది 9/10 జీపీఏ, 14 మంది 8/10 జీపీఏ, ఆరు మంది 7/10 జీపీఏ సాధించారన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మధుసూదన్ పాఠశాల నిర్వహకులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మధుసూదన్, డైరెక్టర్ సమీ, సీఈవో సర్వేశ్,ప్రిన్సిపాల్ రచన, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



## పది ఫలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు



గండిపేట్(క్రైం మిర్రర్): పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ గణేష్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పాపిశెట్టి కార్తీక్(584/600) మార్కులు సాధించి రంగారెడ్డి జిల్లాలోనే మొదటిస్థానంలో నిలిచాడు. అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు మీడియంలో విద్యార్థులు 61 శాతం ఉత్తీర్ణత సాధించగా అందులో మొదటి స్థానంలో ఎం.గాయత్రీ(431) మార్కులు సాధించింది. ఇంగ్లీష్ మీడియంలో 79 శాతం ఉత్తీర్ణత సాధించగా విద్యార్థిని బి.వాసంత(513) మార్కులు సాధించింది. బుద్వేల్ జెడ్‌పీహెచ్‌ఎస్ స్కూల్ తెలుగు మీడియంలో 41 శాతం, ఇంగ్లీష్ మీడియంలో 68 శాతం, మైలార్‌దేవ్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్‌కుమార్(513), శ్రీలేఖ(535) మార్కులు సాధించారు. పద్మశాలి జిల్లా పరిషత్ పాఠశాలలో మల్లేష్(403) మార్కులు, మానస(551) మార్కులు సాధించారు.





# అసభ్య పదజాలంతో పోస్టు పెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి..!

### నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు..!

### ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని ఏఎంసీ మార్కెట్ కమిటీ, ఇందిరమ్మ కమిటీ సభ్యుల డిమాండ్...!

క్రైమ్ మిర్రర్/ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: మార్కెట్ కమిటీ సభ్యులను ,ఇందిరమ్మ కమిటీలో ఉన్న సభ్యులను క్రాస్ బెండింగ్ గాళ్ళని కించపరిచిన గంగ్యాడ గ్రామానికి చెందిన భానూరి ఉపేందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని నవాబుపేట పోలీస్ స్టేషన్ లో మండల మార్కెట్ కమిటీ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ వారిని కాదని వేరే పార్టీలో నుండి వచ్చి ఇందిరమ్మ కమిటీ, మార్కెట్ కమిటీ పదవులు అనుభవిస్తున్న వారందరూ క్రాస్ బెల్డింగ్ గల్లని వివిధ వాట్సప్ గ్రూపుల్లో రాసి పోస్ట్ చేసి కించపరిచిన భానుర్ ఉపేందర్ రెడ్డి పై ఫిర్యాదు చేయడం జరిగిందని,అతని పై చట్టపరమైన చర్యలతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలిపారు.ఫిర్యాదు చేసిన వారిలో ఏఎంసి చైర్మన్ రాథోడ్ గీత సింగ్, వైస్ చైర్మన్ బల్వంత్ రెడ్డి, డైరెక్టర్లు లింగం, రాజశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి, మల్లేశం, నాయకులు రాములు, తదితరులు పాల్గొనారు.

# ఎమ్మెల్యే నూతన అధికార క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్



**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 30(క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గంలోని మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసన సభ్యుల వసతి గృహము, అధికార క్యాంపు నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ పాల్గొని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే క్యాబినెట్ విస్తరణలో భాగంగా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావడం ఖాయం అని ఆయన అన్నారు.రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే ఉమ్మడి నల్గొండ జిల్లా మొత్తం అభివృద్ధి చెంది సస్యశ్యామలం అవుతుంది అని రాజగోపాల్ రెడ్డి పేద ప్రజలకు అండగా నిలపడి పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపే ప్రజా నాయకుడు అని మునుగోడు నియోజకవర్గంలో ఎంతో మంది తల్లి తండ్రులు కోల్పోయిన చిన్నారులకు తన సొంత నిధులతో ఇల్లులు నిర్మించి వారికి అండగా నిలబడిన నాయకుడు రాజగోపాల్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 11 నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప రాజకీయ నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. కావున రాజగోపాల్ రెడ్డికి త్వరలో ఏర్పాటు చేసే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని పత్రిక ప్రకటన ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి భువనగిరి మండల టాపర్ గా పేదింటి రజక బిడ్డ- జూపల్లి తరుణి



భువనగిరి, ఏప్రిల్ 30(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బస్వాపురం జడ్పీహెచ్ఎస్ హై స్కూల్లో యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగాం గ్రామానికి చెందిన రజక పెదింటి బిడ్డ జూపల్లి తరుణి భువనగిరి మండలం లో ఫస్ట్ ర్యాంకు సాధించింది. విద్యార్థి జూపల్లి తరుణి ఫస్ట్ ర్యాంకు రావడంతో స్కూల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తరుణి అభినందించారు.

## నేటి నుంచి విద్యార్థులకు వాలీబాల్ వేసవి శిభిరం ప్రారంభం

గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థులకు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ఉచిత వేసవి శిభిరాలను ఏర్పాటు చేస్తున్నామని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేతావత్ గంగానాయక్ అన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి సాయంత్రం 4 గంటలకు వాలీబాల్ వేసవి ఉచిత శిక్షణ శిభిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యఅతిథులుగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంఈవో శంకర్‌రాథోడ్, ప్రధానోపాధ్యాయులు కిషన్‌నాయక్, శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృంద కార్యదర్శి సుదర్శన్, ప్రభాకర్‌రెడ్డి, సృజన్‌రెడ్డిలు ప్రారంభిస్తారన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లు, టీవీలకు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా, వారికి ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ఫిజికల్ ఫిట్‌నెస్‌తో పాటు వాలీబాల్ నైపుణ్యం నేర్పిస్తున్నామన్నారు. 17 సంవత్సరాలలోపు విద్యార్థులకు అర్హతలు ఉన్నాయన్నారు. మరింత సమాచారం కోసం ఫోన్ నెంబర్ 9440899993లో సంప్రదించాలని కోరారు.

# వనపర్తి ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించండి!


### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరిన వనపర్తి వర్కింగ్ జర్నలిస్టులు

### వెంటనే స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి హామీ ఇచ్చిన మంత్రి

### ఆలోపు జిల్లా కేంద్రంలో తాత్కాలిక భవనం కేటాయించాలని వినతిపత్రంఇచ్చారు.



వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: వనపర్తి జిల్లాగా అవతరించినప్పటి నుంచి జిల్లా కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ లేదని, వెంటనే స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సురవరం ప్రతాపరెడ్డి వనపర్తి ప్రెస్ ఫౌండర్ కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు రాష్ట్ర పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు. బుధవారం వనపర్తి జిల్లాలో మంత్రి పర్యటించిన సందర్భంగా కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి ఆధ్వర్యంలో మంత్రికి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల వినతిని పరిశీలించిన మంత్రి వెనువెంటనే స్థలం కేటాయించడంతోపాటు, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మంత్రితో మాట్లాడుతూ గతంలో వనపర్తిలో గ్రంథాలయం పైన ప్రెస్ క్లబ్ కు వసతి ఉండేదని కాలక్రమంలో గ్రంథాలయానికి ఆ భవనం సరిపోకపోవడంతో జర్నలిస్టులు ఆ చిన్న వసతిని కూడా వదులుకున్నారని తెలిపారు. పలు మండలాల్లో ప్రెస్ క్లబ్ లకు స్థలాలు ఉన్నప్పటికీ, కేవలం జిల్లా కేంద్రంలో స్థలం లేకపోవడంతో ఒక వేదిక లేక జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్తగా స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేసే లోపు జిల్లా కేంద్రంలోని ఏదైనా ప్రభుత్వ భవనం లేదా తాత్కాలిక భవనంలో తమకు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. పక్కనే ఉన్న వనపర్తి శాసనసభ్యులు తోడు మెగా రెడ్డి స్పందించి తాత్కాలిక వసతి ఏర్పాటు బాధ్యత తాను తీసుకుంటానని శాశ్వత భవనం కోసం వీలైనంత తొందరగా స్థలం కేటాయింపు తో పాటు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. తమ వినతిపై సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి వనపర్తి వర్కింగ్ జర్నలిస్టులో కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సురవరం ప్రతాపరెడ్డి ప్రెస్ ఫౌండర్ కమిటీ అధ్యక్షుడు బలమోని రమేష్, ప్రధాన కార్యదర్శి మాకం జాని, కార్యవర్గ సభ్యులు నోముల రవీందర్ రెడ్డి, శ్రీధర్ రావు, సీనియర్ జర్నలిస్టులు కొండన్న యాదవ్,యాదిరెడ్డి. భాస్కర్, వెంకట్ గౌడ్, శ్రీనివాసరావు, ఖలీల్, దినేష్, కుమార్, శ్రీనాథ్, తరుణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ పి హెచ్ సిలో నీటి ఎద్దడికి తెర

## క్రైమ్ మిర్రర్ వార్తకు స్పందన

### ఎంపిడిఓ నిధులతో బోర్ మోటర్ కొనుగోలు

### సీనియర్ జర్నలిస్టు ముక్కగల్ల యాదన్నకు ప్రశంసల జల్లు వెల్లువ

### ఆసుపత్రిలో నీటి ఎద్దడిని స్వయంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన యాదన్న

### యాదన్న కి, కలెక్టర్ వల్లూరి క్రాంతికి ధన్యవాదాలు తెలిపిన సిబ్బంది

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 30: సమాజానికి సేవ చెయ్యాలని దృక్పధం ఉంటె ఏదైనా సాధించ వచ్చు. హత్నూర మండలంలో ఎంతో మంది రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఉన్నా ఏమి లాభం ప్రజలకు సేవ చెయ్యాలంటే రాజకీయ నాయకులే కానవసరం లేదు. ఏరంగంలో ఉన్నా పని చెయ్యవచ్చు అని నిరూపించాడు హత్నూర మండలంలోని సీనియర్ జర్నలిస్టు ముక్కగల్ల యాదన్న. దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత వారం రోజుల నుండి తీవ్ర నీటి ఎద్దడితో సతమతమవుతున్న ఎవరు పట్టించుకోలేదు. ఇట్టి విషయం ఆ నోటా ఈ నోట సీనియర్ జర్న లిస్టు ముక్కగల్ల యాదన్న వద్దకు చేరింది. వెంటనే ఆసుపత్రికి వెళ్లి వివరాలు సేకరించి పదునైన తన కలానికి పనిచెప్పి వార్తలు, కథనాలు ప్రచురించడంతొ పాటు, గత సోమవారం తానే స్వయంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి దృష్టికి తీసుకెళ్లాడు. దాంతో కలెక్టర్ వెంటనే స్పందించి స్థానిక ఎంపిడిఓకి ఆదేశాలు జారీ చేశారు. స్పందించిన ఎంపిడిఓ శంకర్ మంగళవారం ఆసుపత్రిని సందర్శించారు. బుదవారం గ్రామ పంచాయతీ కార్యదర్శి చొరవ తీసుకొని ఎట్టకేలకు బోరు మోటరు బిగించారు. దాంతొ గత వారం రోజుల నీటి ఎద్దడికి తెర పడింది. దాంతో జర్నలిస్టు ముక్కగల్ల యాదన్న కి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి, ఎంపిడిఓ శంకర్ కి, పంచాయతీ కార్యదర్శి కి ఆసుపత్రి సిబ్బంది, ఆస్పత్రికి వచ్చిన పేషంట్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





# ఘనంగా ఎంపిడిఓ శాంతా కుమారి పదవీవిరమణ

## సన్మాణించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

మునుగోడు క్రైమ్ మిర్రర్: పంచాయతీరాజ్ విభాగంలో వివిధ హొదాల్లో 36 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి పదవీవిరమణ చేయుచున్న మునుగోడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి టీ శాంతా కుమారి పదవీవిరమణ ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా జరిగింది.. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి,,సూపర్ఇండెంట్ భాస్కర్,లు పాల్గొని బోకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమములో ఇన్చార్జి ఏపీఓ నాగరాజు,కార్యదర్శులు చిత్రం రమేష్, పి రాజశేఖర్ రెడ్డి,శ్రీనివాస్, సరిత,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు..

# శ్రీ చైతన్య స్కూల్ అత్తాపూర్ బ్రాంచ్‌లో ద్వితీయస్థానంలో నిలిచిన ప్రతిభావంతురాలు ద్యుతి శ్రీ



గండిపేట్ :(క్రైమ్ మిర్రర్): విద్యారంగంలో ప్రతిభకు మారు పేరుగా నిలిచిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అత్తాపూర్ బ్రాంచ్ తాజాగా నిర్వహించిన వార్షిక ర్యాంకింగ్ పరీక్షలలో ద్యుతి ద్వితీయ స్థానం (2%అ౹% టాపర్) సాధించి తన ప్రతిభను మరోసారి నిరూపించుకుంది. ద్యుతి బాల సుబ్రహ్మణ్యం మరియు సౌజన్య కుమార్తె. తన నిత్యాధ్యయనంతో, గురువుల మార్గదర్శకంతో, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ద్యుతి ఈ ఘనతను సాధించింది. విద్య, వినయంతో పాటు నైతిక విలువలకూ పెద్ద పీట వేసే ఆమె, ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆమెను ప్రత్యేకంగా అభినందించింది. ద్యుతి శ్రీ లాంటి విద్యార్థులు మా పాఠశాల గర్వకారణం. ఆమె భవిష్యత్తు మరింత వెలుగులీనాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని స్కూల్ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. తండ్రి బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... మా కూతురు సాధించిన విజయం మాకు గర్వకారణం. ఆమె కృషి ఫలించింది. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అనే ఆశయం ఉంది అని అన్నారు. ధ్యుతి శ్రీ భవిష్యత్తులో పెద్ద స్థాయిలో విజయాలు సాధించాలని కుటుంబ సభ్యులు, మిత్రులు, పాఠశాల సిబ్బంది కోరారు.

# 'జాతీయ కులగణన వ్యతిరేకి కాంగ్రెస్'

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: జాతీయ కులగణనకి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకి అంటూ కేంద్ర హెంశాఖ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కులగణన చేపట్టాలనే కేంద్ర ప్రభుత్వం కేబినెట్ లో తీసుకున్న నిర్ణయం తమ ఘనతే అని చెప్పుకుంటున్న కాంగ్రెస్‌కు బండి సంజయ్ చురకలంటించారు. 'కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో జనాభా లెక్కల్లో కులగణనను చేర్చకపోవడమే నిదర్శనం. కులగణన చేయాలంటూ అన్ని పార్టీలు కోరినా పట్టించుకోని దుర్మార్గపు పార్టీ కాంగ్రెస్సే. మోదీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతేనని చెప్పడం సిగ్గుచేటు. అదే నిజమైతే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలి. దేశవ్యాప్త కులగణన మోదీ సర్కార్ ఘనతే. రాష్ట్ర ప్రభుత్వ కులగణన సర్వే అంతా తప్పుల తడకే. కేసీఆర్ సమగ్ర సర్వేకు, రేవంత్ సర్కార్ సర్వేకు పొంతన లేకపోవడమే నిదర్శనం. కేంద్ర కులగణన అత్యంత శాస్త్రీయమైది. కులాల వారీగా జనాభా ఎంతో తేలిపోతోంది. జనాభా ఆధారంగా రిజర్వేషన్లలో న్యాయం జరుగుతుంది. రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించండి' అని బండి సంజయ్ కోరారు.

# సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

### మృతులు కుటుంబాలకు సానుభూతి

### 2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ

### ఘటన విచారకరమన్న కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్



న్యూఢిల్లీ,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): సింహాచలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్ము,ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికిగురిచేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో దురదృష్టకర ఘటన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు.

# జనాభా లెక్కలతోనే కులగణన

(మొదటి పేజీ తరువాయి)

చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించా యన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

# అప్పన్న సన్నిధిలో అపశృతి


(మొదటి పేజీ తరువాయి)

విశాఖపట్నం,(క్రైమ్ మిర్రర్): సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటుచేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సంఘటన ప్రదేశానికి చేరుకున్న సహాయకసిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. సింహాచలం చందనోత్సవం వేళ భారీ వర్షం కురియడంతో గోడ కూలింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. ప్రసాదం స్కీం కింద అక్కడ గోడ నిర్మించారు. అక్కడ అభివృద్ధి పనులు చేస్తున్నారు. అందులో భాగంగా గోడ కట్టారు. ఆ గోడ పక్కనుంచే రూ. 3 వందల టిక్కెట్ లైన్ ఉంది. బుధవారం తెల్లవారుజాము 2:30 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో గోడ కూలింది. ఆ ప్రక్క నుంచి క్యూ లైన్ నుంచి వెళుతున్న భక్తులపై గోడ పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మృతి చెందినట్లు- సమాచారం. క్షతగాత్రుల తరలింపుకు 17 అంబులెన్సులు ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు కొనసాగు తున్నాయి. వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు

తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధరించారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందిన వారు. మృతుల వివరాలు..ఇలావున్నాయి. పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా, ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం, కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పు గోదావరి జిల్లా, గుజ్జరి మహాలక్ష్మి (65), హెచ్‌బీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పిళ్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం, పిళ్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం.

# జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

## అలోక్ జోషి చైర్మన్‌గా నియామకం



**న్యూఢిల్లీ,, (క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని చైర్మన్‌గా నియమించారు. జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్టర్న్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మాంటీ- ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది. అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రి-టైరైన బీ వెంకటేష్ వర్మ కూడా ఈ బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాలపై నైపుణ్యం బోర్డుకు అదనపు సేవలను అందించనున్నారు. అలోక్ జోషి వంటి అనుభవజ్ఞులైన నేత చైర్మన్‌గా ఉండటం వల్ల ఈ బోర్డు నిర్ణయాలు బహుముఖ సభ్యుల నైపుణ్యం ఉన్న ఈ బోర్డు విభిన్న దృక్కోణాలతో సమస్యలను పరిశీలించే సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది. సైనిక, పోలీస్, విదేశాంగ వ్యవహారాల్లో అనుభవం ఉన్న ఈ సభ్యులు కలిసి దేశ భద్రతా విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు-ద్వారా కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతపై తన నిబద్ధతను మరోసారి గుర్తు చేస్తుందని చెప్పవచ్చు. ఈ బోర్డు ఏర్పాటు దేశ భద్రతా వ్యవస్థలో ఒక కీలక నిర్ణయంగా చెప్పవచ్చు. ఎందుకంటే దేశం ఎదుర్కొంటు-న్న సవాళ్లు, అంతర్జాతీయ రాజకీయాలు, సైబర్ భద్రత, ఉగ్రవాద బెదిరింపులు వంటి అంశాలపై ఈ బోర్డు సమగ్ర విశ్లేషణలు, సలహాలు అందించనుంది.

# బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది హఫీద్ సయీద్

## భారీగా భద్రత కల్పించిన పాక్ ప్రభుత్వం

**ఇస్లామాబాద్,, (క్రైమ్ మిర్రర్):** భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబా చీఫ్, ముంబై దాడుల సూత్రధారి హఫీజ్ సయీద్‌కి పాకిస్తాన్ భారీ ఎత్తున భద్రత కల్పిస్తోంది. తన ఇంట్లోనే ఉన్న బంకర్లో అతను దాక్కున్నాడు. అతనికి ప్రభుత్వం కూడా భారీగా భద్రత కల్పించింది. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడింది లష్కరే ప్రాక్సీ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదులే అని తేలింది. . పహల్గామ్ దాడి తర్వాత భారత టార్గెట్‌లో ఖచ్చితంగా హఫీజ్ సయీద్ ఉన్నాడని తెలిసి పాకిస్తాన్ ప్రభుత్వం, ఐఎస్ఐ అతడికి హై లెవల్ సెక్యూరిటీని కల్పించినట్లు- తెలుస్తోంది. పాకిస్తాన్ పంజాబ్ రాజధాని లాహోర్‌లోని జన సాంద్రత ఎక్కువగా ఉండే ఒక ఏరియాలో హఫీజ్ సయీద్ నివసిస్తున్నాడు. సాధారణంగా, ఉగ్రవాదులు మారుమూల ప్రాంతాల్లో ఉంటారు. అయితే, హఫీజ్ సయీద్ మాత్రం బిజీ ఏరియాలో నివసిస్తున్నాడు. అతడి నివాసంలో మసీదు, మదర్సా ఉన్నాయి. అతడి కోసం ఒక ప్రైవేట్ పార్కు కూడా ఉన్నట్లు- నిఘా వర్గాలు గుర్తించాయి. పాకిస్తాన్ ప్రభుత్వ భద్రతలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. హఫీస్ సయీద్ ఉంటున్న భవనం కింద బంకర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు హఫీజ్ సయీద్ జైలు ఉన్నాడని పాకిస్తాన్ బుకాయిస్తూ వస్తోంది. కానీ, అతను మాత్రం దర్జాగా అతడి నివాసం నుంచే ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. గత నెలలో, హఫీజ్ సయీద్ సన్నిహితుడు అబూ ఖతల్ హత్య తర్వాత పాకిస్తాన్ హఫీజ్ సయీద్‌కి భద్రతను కట్టు-దిట్టం చేసింది. పహల్గామ్ దాడి నేపథ్యంలో ఈ భద్రతను మరింత పెంచినట్లు- తెలుస్తోంది. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అతడి నివాసాన్నే సబ్ జైలుగా మార్చింది. సయీద్ బాహ్య ప్రాంతాలకు వెళ్లకుండా ఐఎస్ఐ అతడిని నిరోధిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి.

# మూడు రాష్ట్రాల్లో ప్రధాని రెండ్రోజుల పర్యటన

## ముంబై, కేరళ, ఎపిల్లో బిజీబిజీగా కార్యక్రమాలు

## ఎపిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**న్యూఢిల్లీ,, (క్రైమ్ మిర్రర్):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1,2 తేదీల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. మే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ.. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు- న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ. డీఆర్‌డీవో, డీపీఐఐటీ-, ఎన్‌హెచ్ఐ, రైల్వేస్‌కు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే మిసైల్ టెస్ట్ రేంజ్ కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన వైజాగ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ- మాల్‌కు శంకుస్థాపన రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజక్టుకు శంకుస్థాపన చేస్తారు. ఇవి కాకుండా... రూ. 3176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా అమరావతి వేదికగా వర్చ్యువల్ పద్ధతిలో శంకుస్థాపనలు చేస్తారు. అలాగే రూ.3680 కోట్ల విలవైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించనున్నారు. రూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట - విజయవాడ 3వ లైన్, గుంటూరు గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి, కేయీఎఫ్ పాణ్యం లైన్‌లను ప్రధాని ప్రారంభించనున్నారు. మొత్తం రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రధాని మోదీ చేయనున్నారు. ఎపి పర్యటనకు సంబంధించి భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రధాని రాకకోసం అమరావతి ముస్తాబు అవుతోంది.

# ఎల్‌వోసి వద్ద వరుసగా పాక్ కవ్వింపులు

## ధీటుగా జవాబు ఇస్తున్న భారత్ సైన్యం



**శ్రీనగర్,, (క్రైమ్ మిర్రర్):** జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎల్‌వోసీ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతున్నది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం పాక్‌కు ధీటుగా బదులిస్తున్నారు. ఈ నెల మంగళ-బుధ వారాల్లో నౌషేరా, సుందర్‌బానీ, అఖ్నూర్ సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ రెచ్చగొట్టేలా కాల్పులు జరిపాయి. భారత ఆర్మీ సైనికులు వేగంగా స్పందించి ధీటు-గా బదులిచ్చిందని సైన్యం పేర్కొంది. భారత్ - పాకిస్తాన్ మధ్య జమ్మూకశ్మీర్ ప్రాంతంలోని సరిహద్దును వేరు చేసే సైనిక నియంత్రణ రేఖ లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పాక్ వరుసగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది ఆరోసారి. ఈ నెల ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు 26మంది పర్యాటకులపై కాల్పులు జరిపి అత్యంత కిరాతకంగా చంపారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఎలోవోసీ వెంబడి పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నది. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆ దేశానికి చెందిన మంత్రులు భారత్‌తో పాటు- దాడుల గురించే మాట్లాడుతూ వస్తున్నారు. ఈక్రమంలో ఆ దేశ సైన్యం సైతం సరిహద్దుల వెంట నిరంతరం కాల్పులు విరమణను ఉల్లంఘిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే వరుసగా ఆరవ రోజు కాల్పులు జరుపుతూ వచ్చింది.

# అనంతపురంలో ఘరానా మోసం

## సిఐని అంటూ కిరాణా షాపు యజమానికి బెదరింపు

## సరుకులు తీసుకుని డబ్బులు ఇవ్వకుండా ఉడాయింపు

**అనంతపురం,, (క్రైమ్ మిర్రర్):** అనంతపురంలో కొత్తరకం మోసం వెలుగు చూసింది.. కారులో సీఐ సార్ ఉన్నారంటూ చెప్పి కిరాణా షాపులో దుండగులు సరుకులు ఎత్తుకెళ్లారు.. పోలీసునంటూ ఏకంగా కిరాణా దుకాణం యజమానిని బెదిరించాడు ఓ దొంగ. తాను టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐనంటూ.. తనకు సరుకులు ఇవ్వాలని కిరాణా దుకాణం యజమానిపై రెచ్చిపోయాడు. సుమారు రూ. 3 వేలు విలువ చేసే సరుకులను తీసుకొని డబ్బులు చెల్లించకుండా అక్కడ నుంచి ఊడయించాడు. ఈ సంఘటన అనంతపురం నగరంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు-చేసుకుంది. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలలో నమోదు అయ్యాయి. అనంతపురం నగరంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. పాతూరులో రాత్రి 9 గంటల సమయంలో కిరాణా దుకాణానికి వచ్చిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తి తాను టూటౌన్ సీఐని అంటూ సరుకులు ఇవ్వాలని కిరాణా దుకాణం దారుడిని బెదిరించాడు. దుకాణదారుడు కళ్యాణ్ చేసేదేమీ లేక... ఏమి కావాలి సార్ అంటూ తాను అడిగిన సరుకులు అన్ని ఇచ్చేశాడు. సరుకులకు డబ్బులు ఇవ్వాలని కోరగా పోలీసులనే డబ్బులు అడుగుతావా ఇచ్చేది లేదు ఏమి చేసుకుంటావో చేసుకోపో... అంటూ సరుకులను మొత్తం కారులో తీసుకొని వెళ్ళిపోయాడు. దీనిని గమనించిన దుకాణదారుడు కారు నెంబరు తెలుసుకొని ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారించిన పోలీసులు కనగానపల్లి మండలానికి చెందిన లక్ష్మీనారాయణగా గుర్తించి పట్టుకొచ్చారు. ఇతనిపై కర్ణాటక ఇతర పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయినట్లు- విచారణలో తెలిసిందన్నారు. కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ రాజేంద్రనాథ్ తెలిపారు.

# చున్నీ మెడకు చుట్టుకుని యువతి దుర్మరణం

**అనకాపల్లి,, (క్రైమ్ మిర్రర్):** చున్నీ మెడకు చుట్టుకుని బిగుఉకు పోవడంతో యువతి మృతి చెందింది. భర్తకు ఉద్యోగం వచ్చిందన్న ఆనందం ఆవిరయ్యింది. వివరాల్లోకి వెళితే..భర్తకు ఉద్యోగం రావడంతో కొత్త జీవితం ప్రారంభించాలని కలలుగన్న యువతిని చున్నీ రూపంలో మృత్యువు కబళించింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కేసనకుర్రుకు చెందిన కళ్యాణపు రామదుర్గ (28)కు కోనసీమ జిల్లా పోలవరానికి చెందిన విన్నకోట మోహన్‌కృష్ణతో 9 నెలల క్రితం వివాహం జరిగింది. మోహన్‌కృష్ణకు అచ్యుతాపురం సెజ్‌లో ఉద్యోగం రావడంతో దంపతులు ఇక్కడకు సమీపంలోనే ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. సోమవారం రామదుర్గకు చెవి నొప్పిగా ఉండటంతో రాత్రి 7 గంటలకు భర్త ఆమెను ఆసుపత్రికి బయలుదేరారు. వారి బైక్ హరిపాలెం వచ్చిన సమయంలో రామదుర్గ వేసుకున్న చున్నీ బైక్ వెనుకచక్రంలో పడి మెడను చుట్టేసింది. స్థానికులు గమనించేటప్పటికే ఆమె కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. వారు వెంటనే చున్నీని కత్తిరించి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పెళ్లయిన 9 నెలలకే నూరేళ్లు నిండాయా అంటూ తల్లిదండ్రులు రోదించిన తీరు చూపరులను కన్నీరుపెట్టించింది.

# సింహాచలం ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

**అమరావతి,, (క్రైమ్ మిర్రర్):** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. భారీ వర్షాలతో గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్కడి పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడినట్లు చెప్పారు. గాయపడిన వారికి చికిత్స అందించాలని ఆదేశించామన్నారు. సహాయకచర్యలపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి కేజీహెచ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు పోలీసులు భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మరోవైపు సింహాచలం ఘటన పై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు, గాయపడిన వారికి రూ.3లక్షల చొప్పున పరిహారం అందజేయాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు.



ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆయన ఆదేశించారు. మరోవైపు గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. సింహాచలం ఘటనపై ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డీజీపీ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఘటన జరిగిన తీరు, బాధితులకు అందుతున్న సాయంపై అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ-లో పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈగల్ చీఫ్ ఆకె రవికృష్ణ, ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ ఇన్‌చీఫ్ వెంకటేశ్వరరావును సభ్యులుగా చేర్చారు. 72 గంటల్లో ప్రాథమిక నివేదిక అందజేయాలని కమిటీని సీఎం చంద్రబాబు ఆదేశించారు.



# క్షతగాత్రులకు మంత్రి అనిత పరామర్శ

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్

**విశాఖపట్టణం,, (క్రైమ్ మిర్రర్):** సింహాచలం అప్పన్న సన్నిధిలో గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనతో పలు కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఇక కేజీహెచ్ ఆస్పత్రిలో బాధిత కుటుంబాలను హోంమంత్రి అనిత పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.కోటి పరిహారం ప్రకటించాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. బాధిత కుటు-ంబాలు రూ.కోటి నష్టపరిహారం అడుగుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మృతుల కుటు-ంబాలకు న్యాయం జరిగేలా జిల్లాల్లోని ఎమ్మెల్యేలమంతా బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం.. కుటు-ంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పిందని తెలిపారు. అంతేకాకుండా పిల్లల్ని ప్రభుత్వపరంగా చదవిస్తామని హామీ ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబాలకు అప్పగిస్తామని తెలిపారు. గోడ కూలిన ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ- వేసిందని.. 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు.



## వేర్‌హౌస్ లావాదేవీల్లో.. అప్ అండ్ డౌన్

**గిడ్డంగుల లావాదేవీల్లో వృద్ధి.. సరఫరాలో క్షీణత**

**2025 క్యూ1లో 3 లక్షల చ.అ. స్థలం లీజుకు**

**ఇదే కాలంలో సరఫరా 2 లక్షల చ.అ.లే**

**50 శాతం పెరిగిన లీజులు, 67 శాతం తగ్గిన సప్లయి**

హైదరాబాద్ పారిశ్రామిక గిడ్డంగుల(వేర్‌హౌస్) విపణిలో భిన్న వాతావరణం ఏర్పడింది. ఈ ఏడాది తొలి త్రైమాసికం(క్యూ1)లో నగరంలో 3 లక్షలు చ.అ. లావాదేవీలు జరిగాయి. గతేడాది ఇదే కాలంలో జరిగిన 2 లక్షల లావాదేవీలతో పోలిస్తే ఇది 50 శాతం అధికం. ఇక, 2025 క్యూ1లో నగరంలో కొత్తగా 2 లక్షల చ.అ. గిడ్డంగుల స్థలం సరఫరా అయ్యింది. గతేడాది ఇదే కాలంలో సరఫరా అయిన 6 లక్షల చ.అ.లతో పోలిస్తే ఇది 67 శాతం తక్కువ.ఈ ఏడాది క్యూ1లో దేశంలోని 8 ప్రధాన నగరాల్లో 90 లక్షల చ.అ. పారిశ్రామిక గిడ్డంగుల స్థల లావాదేవీలు జరిగాయి. గతేడాది ఇదే కాలంలో జరిగిన 78 లక్షల చ.అ. లావాదేవీలతో పోలిస్తే ఇది 15 శాతం అధికం. ఎక్కువగా ఇంజినీరింగ్ కంపెనీలు 25 శాతం, ఈ%-%కామర్స్ సంస్థలు 21 శాతం స్పేస్‌ను లీజుకు తీసుకున్నాయని కొలియర్స్ ఇండియా నివేదిక వెల్లడించింది. అలాగే ఈ క్యూ1లో కొత్తగా 94 లక్షల చ.అ. స్పేస్ సరఫరా అయింది. గతేడాది క్యూ1తో పోలిస్తే ఇది 16 శాతం ఎక్కువ.

## పెరిగిన అద్దెలు.. హైదరాబాద్‌లో అక్కడే ఫుల్ డిమాండ్!


**ప్రధాన నగరాల్లో పెరుగుతున్న అద్దె గృహాల విపణి**

**పశ్చిమ హైదరాబాద్‌లో అద్దె గృహాలకు డిమాండ్**



కొనేటప్పుడు తక్కువ ధరకు కావాలి.. అమ్మేటప్పుడు ఎక్కువ ధర రావాలని కోరుకునేది స్థిరాస్తి రంగంలోనే.. ఇది అద్దె విభాగానికీ వర్తిస్తుంది. గత కొన్నేళ్లుగా దేశంలోని ప్రధాన నగరాలలో అద్దె గృహాల మార్కెట్ క్రమంగా పెరుగుతోంది. ప్రధానంగా మెరుగైన ప్రయాణ సాధనాలు, పని కేంద్రాలకు చేరువలో ఉన్న అద్దె ఇళ్లకు డిమాండ్ ఉంది.ప్రాపర్టీల విలువ పెరగడంతో గృహ యజమానులు అద్దెల కంటే లాభదాయకమైన ఆస్తుల విక్రయాల కోసం అన్వేషిస్తుండంతో సప్లయ్ తగ్గింది. దీంతో అద్దె గృహాలకు డిమాండ్‌తో పాటు రెంట్లు కూడా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది తొలి త్రైమాసికంలో హైదరాబాద్‌లో అద్దె గృహాలకు డిమాండ్ 22 శాతం మేర పెరిగింది. సరఫరా 2.1 శాతం క్షీణించగా.. సగటు రెంట్లు 4.5 శాతం మేర పెరిగాయి. అద్దెల మార్కెట్‌లో డిమాండ్ 50, సప్లయి వాటా 39 శాతంగా ఉన్నాయి.గచ్చిబౌలి, మాదాపూర్ వంటి పశ్చిమ హైదరాబాద్ ప్రాంతాల్లోని అద్దె గృహాలకు డిమాండ్ ఎక్కువగా ఉంది. కార్యాలయాలు, ఉపాధి కేంద్రాలకు సమీపంలో ఉండటం, ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)తో మెరుగైన కనెక్టివిటీనే ప్రధాన కారణం. రూ.25 వేలు నుంచి రూ.35 వేలు నెలవారీ అద్దెలకు కోసం ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. 1,000 చ.అ. నుంచి 1,500 చ.అ. విస్తీర్ణంలో ఉన్న గృహాలకు డిమాండ్ అధికంగా ఉంది.

# స్థిరాస్తి రంగంలో విదేశీ పెట్టుబడుల వెల్లువ..



**ఈ క్యూ1లో 813 మిలియన్ డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్స్**

**ఇందులో 43 శాతం వాటా ఫారినర్స్‌దే..**

**నివాస, వాణిజ్య విభాగంలోనే అధిక పెట్టుబడులు**

ఒకవైపు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొంటే.. మన దేశం మాత్రం వేగవంతమైన ఆర్థిక అభివృద్ధి సాధిస్తోంది. దేశీయ స్థిరాస్తి రంగంలో విదేశీ పెట్టుబడులు గణనీయంగా పెరుగుతున్నాయి. దేశాభివృద్ధిపై దేశీయ పెట్టుబడిదారులకు విశ్వాసం ఉన్నప్పటికీ.. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో విదేశీ పెట్టుబడిదారుల భాగస్వామ్యం పెరిగింది. దేశంలో బలమైన ఆర్థిక వృద్ధి, వేగవంతమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రోత్సాహకర ప్రభుత్వ విధానాలు, సులభతర పెట్టుబడి విధానం వంటి రకరకాల కారణాలతో విదేశీ పెట్టుబడిదారుల వాటా గతేడాది తొలి త్రైమాసికం(క్యూ1)లో 2 శాతం నుంచి ఈ ఏడాది క్యూ1 నాటికి ఏకంగా 43 శాతానికి పెరిగిందని వెస్టియన్ నివేదిక వెల్లడించింది

**విదేశీ పెట్టుబడుల వెల్లువ..**

దేశంలోకి 2024 క్యూ1లో 552.1 మిలియన్ డాలర్ల సంస్థాగత పెట్టుబడులు వచ్చాయి. ఇందులో విదేశీ పెట్టుబడులు కేవలం 4 శాతమే. అంటే 11 మిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. అదే 2025 క్యూ1 నాటికి మొత్తం 813.3 మిలియన్ డాలర్ల పెట్టుబడులు రాగా.. ఇందులో విదేశీ పెట్టుబడుల వాటా ఏకంగా 43 శాతం. 346.9 మిలియన్ డాలర్ల ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చాయి.

**నివాసంలోకే అత్యధికం..**

నివాస విభాగంలో పెట్టుబడులకే విదేశీయులు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. గృహ రంగంలోకి 506 మిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. మొత్తం ఇన్వెస్ట్‌మెంట్స్‌లో రెసిడెన్షియల్ సెక్టార్ వాటా 62 శాతం. గతేడాది క్యూ1తో పోలిస్తే ఇది 41 శాతం అధికం. విలువల పరంగా చూస్తే.. పెట్టుబడులు వార్షికంగా 125 శాతం వృద్ధి నమోదు చేశాయి. ఆ తర్వాత వాణిజ్య విభాగంలోకి 307.2 మిలియన్ డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చాయి.ఈ త్రైమాసికంలో వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో ఈ విభాగం వాటా 38 శాతం. అయితే ఈ క్యూ1లో పారిశ్రామిక, గిడ్డంగుల విభాగంలోకి ఎలాంటి పెట్టుబడులు రాలేదు. అయితే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ%-%కామర్స్ రంగం, లాజిస్టిక్ ఖర్చుల తగ్గింపు నేపథ్యంలో భవిష్యత్తులో ఈ విభాగంలోకి పెట్టుబడులు వచ్చే అవకాశాలు అపారంగా ఉన్నాయి.

## ఆటో విడిభాగాలకు టారిఫ్‌ల సెగ

**రూ. 4.5 వేల కోట్ల ఆదాయానికి గండి**



న్యూఢిల్లీ: టారిఫ్‌ల వల్ల ఎగుమతులు మందగించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం ఆటో విడిభాగాల తయారీ సంస్థల ఆదాయాలు సుమారు రూ. 4,500 కోట్ల మేర క్షీణించవచ్చని రేటింగ్స్ ఏజెన్సీ ఇక్రా వెల్లడించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ. 3 లక్షల కోట్లుగా పరిశ్రమ ఆదాయం నమోదైందని, ఒకవేళ టారిఫ్‌ల వివాదం వల్ల అమెరికాకు ఎగుమతులు మధ్యస్త%-%గరిష్ట సింగిల్ డిజిట్ స్థాయిలో క్షీణించిన పక్షంలో 2025%-%26లో ఆదాయ వృద్ధి 6%-%8 శాతానికి పరిమితం కావచ్చని పేర్కొంది. గతంలో ఇది 8%-%10 శాతంగా ఉండొచ్చని ఇక్రా అంచనా వేసింది. భారీ టారిఫ్‌ల వల్ల సరఫరా వ్యవస్థపై అదనంగా రూ. 9,000 కోట్ల భారం పడుతుందని, దీన్ని అమెరికా వినియోగదారులు, అక్కడి దిగుమతిదారులు, భారతీయ ఎగుమతిదారులు భరించాల్సి వస్తుందని వివరించింది. సరఫరాదారు ప్రాధాన్యత, పోటీ, సాంకేతిక ప్రాధాన్యత అంశాలను బట్టి వారు ఎంత మేర భారాన్ని బదలాయించగలరనేది ఆధారపడి ఉంటుందని ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ షంషేర్ దివాన్ తెలిపారు.

ఒకవేళ అదనపు టారిఫ్ వ్యయాల్లో 30%-%50 శాతాన్ని భారతీయ ఆటో విడిభాగాల ఎగుమతిదారులు భరించే పక్షంలో సుమారు రూ. 2,700%-%4,500 కోట్ల భారం మోయాల్సి వస్తుందని వివరించారు. ఇది పరిశ్రమ నిర్వహణ లాభాల్లో 3%-%6 శాతమని, ఆటో విడిభాగాల ఎగుమతిదార్ల నిర్వహణ లాభాల్లో 10%-%15 శాతం అని పేర్కొన్నారు. 2024 ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ మొత్తం ఆదాయాల్లో అమెరికా వాటా సుమారు 8 శాతంగా నమోదైంది. 2020%-%24 మధ్య కాలంలో అమెరికాకు ఆటో విడిభాగాల ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 15 శాతం స్థాయిలో పెరిగాయి. ఇంజిన్లు, ఎలక్ట్రికల్ కాంపొనెంట్లులాంటి కీలకమైన ఆటోమొబైల్ విడిభాగాలపై మే 3 నుంచి అమల్లోకి వచ్చేలా అమెరికా 25 శాతం టారిఫ్‌లు ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్ ఎగుమతి చేసే విడిభాగాల్లో దాదాపు 65 శాతం కాంపొనెంట్లు 25 శాతం టారిఫ్‌ల కేటగిరీలోకి వస్తాయి.



## ఇళ్ల కొనుగోలు నిర్ణయం.. యువతే కీలకం

కరోనాతో స్థిరాస్తి రంగానికి జరిగిన ప్రధాన మేలు.. సొంతింటి అవసరం తెలిసిరావటమే. మరీ ముఖ్యంగా గృహ విభాగంలో యువతరం భాగస్వామ్యం పెరగడం. ఇళ్ల కొనుగోలు నిర్ణయంలో వీరు కీలకంగా మారారు. 74 శాతం సంపన్న కొనుగోలుదారులు ద్రవ్యోల్భణాన్ని నిరోధించేందుకు రియల్ ఎస్టేట్ ఒక ప్రధాన ఆస్తిగా పరిగణిస్తారు. విశాలవంతమైన గృహాలు, గ్రీనరీ ఎక్కువగా ఉండే ప్రాపర్టీలకే ల్జరీ కొనుగోలుదారులు మొగ్గు చూపిస్తున్నారు. సంపన్న భారతీయుల ప్రాపర్టీ ఎంపికలో తొలి ప్రాధాన్యం మెరుగైన ఫిజికల్, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలకే. సంపన్న కొనుగోలుదారులు ప్రాపర్టీ కొనుగోళ్లకు ప్రధాన కారణం మెరుగైన జీవన శైలి. మూలధన వృద్ధి, భవిష్యత్తు తరాలకు ఆస్తి వంటివి ఆ తర్వాతి అంశాలు. ఢిల్లీ–ఎన్‌సీఆర్, ముంబై, గోవా, బెంగళూరు నగరాలలో గృహాల కొనుగోళ్లకు హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్(హెచ్ఎన్ఐ), అల్ట్రా హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్(యూహెచ్ఎన్ఐ)లు ఆసక్తిగా ఉన్నారు. 11 శాతం మంది సంపన్నులు విదేశాలలో ప్రాపర్టీలకు మొగ్గు చూపుతున్నారు.


## కొత్త ఏఐ ఆధారిత ల్యాప్‌టాప్‌లు.. ఫీచర్లు..

హెచ్‌పీ తన తదుపరి తరం ఏఐ ఆధారిత ల్యాప్‌టాప్‌లను మార్కెట్‌లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా ప్రవేశపెట్టిన హెచ్‌పీ ఎలైట్ బుక్, ప్రోబుక్, ఓమ్నీబుక్‌లను విభిన్న వ్యాపారాలు, వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. వీటిలో సెకనుకు 40 నుంచి 55 ట్రిలియన్ కార్యకలాపాలను అందించగల డెడికేటెడ్ న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్లు (ఎన్‌పీయూ) ఉన్నాయని పేర్కొంది. ఏఐ కంప్యూటింగ్‌లో ఈ డివైజ్‌లు ముందంజలో ఉన్నాయని తెలిపింది.ఇంటెల్ కోర్ అల్ట్రా 200 వి సిరీస్, ఏఎండీ రైజెన్ ఏఐ 300 సిరీస్, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ ఎక్స్ సిరీస్ చిప్‌లతో ఈ ల్యాప్‌టాప్‌లను తయారు చేసినట్లు సంస్థ చెప్పింది. తాజా ప్రాసెసర్లతో నడిచే ఈ ల్యాప్‌టాప్‌లు అడాప్టివ్ వర్క్‌లోడ్‌ను సర్దుబాటు చేసుకుంటూ రియల్ టైమ్ నాయిస్ క్యాన్సిలేషన్, వీడియో కాల్స్ సమయంలో ఆటో ఫ్రేమింగ్ వంటి ఆప్టిమైజేషన్లను అందిస్తాయని తెలిపింది.

ఏఐ ఫీచర్లు

హెచ్‌పీ ఏఐ కంపానియన్: ఇంటర్నెట్ కనెక్షన్ లేకుండా వినియోగదారుల ప్రశ్నలకు తక్షణ సమాధానాలు, సురక్షితమైన ఫైల్ విశ్లేషణను అందించే రీసెర్చ్ అసిస్టెంట్.పాలీ కెమెరా ప్రో: ఆటో ఫ్రేమింగ్, మల్టీ కెమెరా సపోర్ట్, స్ట్రీమింగ్ ఇంటిగ్రేషన్‌తో వర్చువల్ సమావేశాలను మెరుగుపరచడం.

మైహెచ్‌పీ ప్లాట్ ఫామ్: వినియోగదారు భద్రతను ప్రోత్సహిస్తూ డివైజ్ పనితీరు, బ్యాటరీ ఆప్టిమైజేషన్‌ను మెరుగుపరుచడం. డివైజ్ తయారీలో రీసైకిల్ చేసిన ప్లాస్టిక్, లోహాన్ని ఉపయోగించారు. ఇది పర్యావరణ సుస్థిరత పట్ల కంపనీ నిబద్ధతను స్పష్టం చేస్తుంది. ఎనర్జీ స్టార్ సర్టిఫికేషన్, ఈపీఈఏటీ గోల్డ్ రిజిస్ట్రేషన్‌ను సొంతం చేసుకుంది. ఇది గ్రీన్ టెక్నాలజీ పట్ల కంపెనీ అంకితభావాన్ని మరింత బలోపేతం చేస్తుంది. హెచ్‌పీ వోల్ఫ్ ప్రో సెక్యూరిటీ వంటి భద్రతా ఫీచర్లు పెరుగుతున్న ఆన్‌లైన్ బెదిరింపుల నుంచి రక్షణ ఇస్తాయని సంస్థ పేర్కొంది. హెచ్‌పీ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ ఇప్సితా దాస్ గుప్తా మాట్లాడుతూ..'భారతదేశం అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధ పర్యావరణ వ్యవస్థ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని వీటిని రూపొందించాం. హెచ్‌పీ డివైజ్‌ల్లో పరిశ్రమలు, స్టార్టప్‌లు, వ్యక్తుల సాధికారతలో అర్థవంతమైన ఆవిష్కరణలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాం' అన్నారు.



## 18 ఏళ్లలో 33 లక్షల మంది కొన్న కారు: దీని గురించి తెలుసా?

2007లో ఇండియన్ మార్కెట్లో అరంగేట్రం చేసినప్పటి నుంచి 'హ్యుందాయ్ ఐ10' ఏకంగా 33 లక్షల యూనిట్ల అమ్మకాలను అధిగమించింది. ఒక్క భారతదేశంలోనే ఈ కారును 20 లక్షల కంటే ఎక్కువ మంది కొనుగోలు చేశారు. కాగా కంపెనీ 140 కంటే ఎక్కువ దేశాలలో మరో 13 లక్షల యూనిట్లను ఎగుమతి చేసినట్లు తెలుస్తోంది.హ్యుందాయ్ కంపెనీకి చెందిన ఐ10ను ఎక్కువగా దక్షిణాఫ్రికా, మెక్సికో, చిలీ, పెరూ దేశాలకు ఎగుమతి చేశారు. 2007లో మొదటి సారి ఇండియన్ మార్కెట్లో అడుగుపెట్టిన ఈ కారు.. ఆ తరువాత అనేక అప్డేట్స్ పొందుతూ.. ఐ10, గ్రాండ్ ఐ10, గ్రాండ్ ఐ10 నియోస్ అనే మూడు వేరియంట్లలో.. 1.2 లీటర్ పెట్రోల్ మాన్యువల్, 1.2 లీటర్ పెట్రోల్ ఆటోమాటిక్, %జచీ+%తో 1.2 లీటర్ పెట్రోల్ అనే మూడు ఇంజిన్ ఆప్షన్లలో అందుబాటులోకి వచ్చింది. హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ప్రతి ఏటా సగటున లక్ష యూనిట్ల కంటే ఎక్కువ ఐ10 కార్లను విక్రయించింది. ఇది మంచి డిజైన్, డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, ఏబీఎస్, కీలెస్ ఎంట్రీ వంటి అనేక కొత్త ఫీచర్స్ పొందింది. గ్రాండ్ %ఐ%10 నియోస్ ధర రూ. 5.92 లక్షల నుంచి రూ. 8.56 లక్షల (ఎక్స్–షోరూమ్) వరకు ఉంటుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.